
# తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్


**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 197 మంగళవారం 27 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5


- త్వరలోనే మరో 35వేల ఉద్యోగాల భర్తీ
- విద్యార్థుల వల్లనే తెలంగాణ పోరాటం
- నిరుద్యోగులకు అండగా ప్రభుత్వం
- త్వరలోనే యూనివర్సిటీల్లో విసిల నియామకం
- తెలంగాణ అభివృద్దే మా లక్ష్యం అన్న సిఎం
- సివిల్స్ అభ్యర్థులకు లక్ష సాయం కింద చెక్కుల పంపిణీ
- సచివాయంలో జరిగిన కార్యక్రమంలో సిఎం రేవంత్ వెల్లడి



# నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డదే నిరుద్యోగుల సమస్యపై అని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే రాష్ట్ర సాధన సాధ్యమైందని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. 90 రోజుల్లో 30 వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశా మని, మరో 35 వేల ఉద్యోగాలు త్వరలో భర్తీ చేయబోతు న్నామని ఆయన ప్రకటించారు. సరైన సమయంలో నోటిఫికేషన్ ఇచ్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. గ్రూప్–1, 2, 3 కావచ్చు..ఇతర ఉద్యోగాలు కావచ్చు.. ఖాళీలను బర్తీ చేసేందుకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. ఇక విద్యార్థులు,

2 లో




రజనీకాంత్, దురైమురుగన్ మధ్య మాటల

## యుద్ధం చల్లారినట్టేనా?

చెన్నై, **తెలంగాణ ముచ్చట్లు** : తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్, డీఎంకే మంత్రి దురై మురుగన్ మధ్య ఇటీవల జరిగిన మాటల యుద్ధం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పాత స్టూడెంట్లు, కొత్త స్టూడెంట్లు అంటూ రజనీకాంత్ చేసిన వ్యాఖ్యలు ఈ దుమారానికి కారణమైంది. అంతా ఏం జరగనుందోనని అనుకుంటున్న తరుణంలో ఇందులో ఏమీ లేదంటూ ఇద్దరు ప్రముఖులు తేల్చేశారు. మేము "పాత మిత్రులమే"నని రజనీకాంత్ చెప్పగా, "రజనీ మాటే నా మాట" అంటూ దురై మురుగన్ స్పందించడంతో పరిస్థితి సద్దుమణిగింది. రజనీకాంత్ తన తాజా చిత్రం 'వెట్టైయన్' షూటింగ్ కోసం సోమవారంనాడు చెన్నై నుంచి విజయవాడ బయలుదేరారు. ఈ సందర్భంగా చెన్నై

2 లో



లద్దాఖ్‌లో కొత్తగా

## ఐదు జిల్లాలు ఏర్పాటు

ఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు : కేంద్ర పాలిత ప్రాంతం లద్దాఖ్‌కు సంబంధించి ప్రధాని మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ ప్రాంతంలో కొత్తగా ఐదుజిల్లాలు ఏర్పాటుచేయనున్నట్లు కేంద్ర హెూం మంత్రి అమిత్ షాఎక్స్ (ట్విటర్) వేదికగాప్రకటించారు.దీనికి సంబంధించిన కార్యచరణ త్వరలోనే ప్రారంభించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా.."సుసంపన్నమైన, అభివృద్ధి చెందిన లద్దాఖ్‌ను నిర్మించేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో ఐదు కొత్త జిల్లాలు ఏర్పాటు చేయాలనికేంద్రహెూంమంత్రిత్వ శాఖ నిర్ణయించింది. షామ్, నుబ్రా, జన్‌స్కర్, ద్రాస్, చాంగ్‌థాంగ్ అనే ఐదు జిల్లాలను త్వరలో

2 లో

## దమ్ముంటే పాతబస్తీ ఆక్రమణలు కూల్చేయండి

- సిఎం రేవంత్‌కు మహేశ్వర రెడ్డి సవాల్
- ప్రజా సమస్యలు పక్కదారి పట్టించే చర్యని విమర్శలు

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : సీఎం రేవంత్ రెడ్డికి దూకుడు ఎక్కువ అని బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డి అభిప్రాయ పడ్డారు. ఆ దూకుడుతనమే ఇబ్బందిగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. దాంతోపాటు పాతబస్తీలో చెరువులు కబ్జాకు గురయ్యాయని మహేశ్వరరెడ్డి గుర్తుచేశారు. ఆ కబ్జాలు తొలగించే దమ్ము సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని నిలదీశారు. చెరువు కబ్జా చేసి ఓవైసీ కాలేజీ నిర్మించారని గుర్తుచేశారు. ఆ కాలేజీని కూలుస్తారా అని అడిగారు. మజ్లిస్ పార్టీతో కాంగ్రెస్ సఖ్యంగా ఉంటోంది. ఈ క్రమంలో ఓవైసీ కాలేజీని కూలగొడతారా అని మహేశ్వర రెడ్డి ఛాలెంజ్‌చేశారు. హైడ్రాకు అంత హైప్ తీసుకొచ్చేందుకు

2 లో





రాష్ట్రంలో డెంగీ మరణాలపై

## నిర్లక్ష్యం

- ఆరోగ్య ఎమర్జెన్సీ ప్రకటించాలని కెటిఆర్ డిమాండ్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : : రాష్ట్రంలో డెంగీ మరణాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డెంగీ మరణాలు లేవని ప్రభుత్వం చెబుతుంది. కానీ వార్తా పత్రికల్లో మాత్రం ఒక్కరోజులో ఐదు మంది డెంగీతో చనిపోయినట్లు వార్తలు వచ్చాయి. డెంగీతో మరో ముగ్గురు చనిపోయినట్లు ఇవాళ కూడా వార్తా పత్రికల్లో వార్తలు వచ్చాయి. ఈ డేటాను ఎవరు

2 లో

జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ అభ్యర్థుల

## తొలి జాబితా విడుదల




కశ్మీర్, తెలంగాణ ముచ్చట్లు : జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ అభ్యర్థుల తొలి జాబితా సోమవారం ఉదయం విడుదలైంది. 44 మందితో కూడిన జాబితాను పార్టీ అధిష్టానం విడుదల చేసింది. ఆదివారం రాత్రి ఢిల్లీలో బీజేపీ కేంద్ర ఎన్నికల కమటీ సమావేశం నిర్వహించింది. అనంతరం అభ్యర్థుల జాబితాను ఫైనల్ చేసింది.

రాజ్‌పోరా నుంచి అర్షిద్ భట్, షోపియాన్ నుంచి జావేద్ అహ్మద్ ఖాద్రీ, అనంత్‌నాగ్ వెస్ట్ – మహ్మద్ రఫీక్ వానీ,

2 లో

హైడ్రా కూల్చివేతలు

## సమర్థనీయమే

- పేదలకు ప్రత్యామ్నాయం చూపాలి
- మీడియాతో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : తెలంగాణ ప్రభుత్వం తీసు కొచ్చిన హైడ్రాను స్వాగతిస్తున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో నారాయణ మాట్లాడారు. హైదరాబాద్‌లో చెరువులు,నాలాలుకబ్జాచేయడం వల్ల వర్షపు నీరు ఎటు వెళ్లాలో అర్థం

2 లో

## అధికారులకే ముప్పు తిప్పలు పెడుతున్న సంజయ్ రాయ్



కోల్‌కతా,తెలంగాణ ముచ్చట్లు : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కోల్‌కతా జూనియర్ డాక్టర్ హత్యాచారం కేసులో నిందితుడు సంజయ్ రాయ్‌కి సోమవారం పాలిగ్రాఫ్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల ఫలితాలు అధికారులు బయటకి వెల్లడించలేదు. అయితే అధికారుల దగ్గర సంజయ్ అన్ని అబద్దాలే చెప్పినట్లు, ఒకదానికొకటి పొంతన లేని సమాధానాలు చెప్పాడని తెలుస్తోంది. ఆర్జీ కర్ ఆసుపత్రి సెమినార్ హాల్‌లోకి వెళ్లేసరికే డాక్టర్ చనిపోయి కనిపించిందని సంజయ్ రాయ్ చెప్పినట్లు సమాచారం. ఇక ఈ పాలిగ్రాఫ్ టెస్ట్ సమయంలో నిందితుడు అనాలోచితంగా, ఆత్రుతగా ఉన్నాడని అధికారులు పేర్కొన్నారు.విచారణలో అడిగిన ప్రశ్నలకు అన్నీ అబద్ధాలు, నమ్మశక్యం కాని

2 లో

# సంపాదకీయం

## ముసుగుల్ని సహించని అక్షరం

కథలు, కవితలు, స్మృతి వ్యాసాలూ కూడా రాసినా గానీ కాశీభట్ల వేణుగోపాల్‌ను ప్రధానంగా నవలా రచయిత గానే పాఠకులు గుర్తుంచుకుంటారనుకుంటాను. ఆ నవలలు అలాంటి ఇతివృత్తాలతో, అలాంటి శైలితో తెలుగులో ఆయనొక్కరి దగ్గరే దొరుకుతాయి. 'నేనూ–చీకటి', 'దిగంతం', 'తపన', 'తెరవని తలుపులు', 'మంచు పూవు' లాంటి నవలలు తెలుగు సాహిత్యంలో ఆయన ప్రత్యేక సంతకంగా నిలుస్తాయి. 'నవలా శిల్పం' అన్న ఈ శీర్షిక కోసం కాశీభట్లను మాట్లాడించాలని జూలై నెలలో ఫోన్ చేశాను. ఆయన ప్రశ్నలు పంపమన్నారు. కానీ పంపిన ప్రశ్నలకు దేనికది జవాబు ఇవ్వకుండా అంతా కలిపి ఒకే చిన్న వ్యాసంలా రాశారు. అందులో కూడా నేను అడిగిన ప్రశ్నలన్నింటికీ జవాబులు లేవు. తర్వాత ఫోన్ చేసి వాటి గురించి అడిగాను. ఆ సంభాషణలో కూడా ఆయన్నుంచి పెద్దగా జవాబులు రప్పించలేకపోయాను. దాదాపు ఐదేళ్ళ గాప్ తర్వాత నేను చేసిన ఈ ఫోన్ కాల్స్‌లో ఆయన గొంతు చాలా మారిపోయి వినపడింది. పదం పదం కూడబలుక్కున్నట్టు మాట్లాడుతున్నారు. దరిదాపుల్లో పొంచి ఉన్న మరణమే ఆ అలసటకి కారణమేమో. ఏదేమైనా ఆయన్ని నవలా రచన మీద మాట్లాడిద్దాం అన్న నా ప్రయత్నం అసంపూర్తిగా మిగిలింది. ఆగస్ట్ 19న ఆయన వెళ్ళిపో యారు. కాశీభట్ల ఈ నిష్క్రమణ కోసం చాలా కాలం నుంచే పెట్టే బేడా సర్దుకుని సిద్ధంగా ఉన్నారేమో అనిపిస్తుంది. అంటే జీవితం పట్ల ఏదో నిరాశతో కాదు. 'మళ్ళీ ఎగరాలని...' ఆశ ఎప్పుడూ ఉంది. కానీ అప్పటి దాకా ఎలా పడితే అలా వాడిన శరీరం త్వరలోనే పగ తీర్చుకుంటుందని ఆయనకి తెలుసు. 2013లో ఒక వెబ్‌మేగజైన్ కోసం ఆయన్ని ఇంటర్వ్యూ చేశాను. ఆ సంభాషణలో ఆయన "ఇదే నా చివరి ఇంటర్వ్యూ అవుతుం దేమో" అన్నారు. ఆ తర్వాత అనారోగ్యాలతో చేతనైనంత యుద్ధం చేస్తూ, మరణాన్ని వీలైనంత వాయిదా వేసి, పదేళ్ళ తర్వాత, ఇలా చివరి ఇంట ర్వ్యూ మళ్ళీ నాకే ఇచ్చి వెళ్ళిపోయారు. ఆ అసంపూర్ణమైన ఇంటర్వ్యూనే ఇక్కడ ఇస్తు న్నాను. ఇది నేను అనుకున్నట్టు నవలల మీద సాగలేదు. ఐతే 1997లో నా పదిహేనేళ్ళ వయసులో ఆయన అక్షరంతో మొదటి పరిచయం అయినదగ్గర్నుంచీ ఇరవై ఎనిమిదేళ్ళ వయస్సులో 2010లో స్వయంగా ఆయనతో పరిచయం అయ్యేదాకా ఒక పాఠకుడిగా నాకు ఆయన నవలలతో, శైలితో దగ్గరి పరిచయం ఉంది. నవలా రచన మీద కాశీభట్ల అభిప్రాయాలేమిటో నాకు తెలుసు. రచన అనేది బుద్ధిపూర్వకంగా, ఆద్యంతం అంతా తెలిసి చేసే పని అని ఆయన ఎప్పుడూ అనుకోలేదు. పెన్ పుచ్చుకొని ఖాళీ కాయితం ముందు కూర్చుని ఏదైనా రాయటానికి పూనుకోవటం అంటే– ఆయన దృష్టిలో– అది తెలీనిదేన్నో వెతుక్కుంటూ మొదలుపెట్టే ప్రయాణం. ఆ వెతుకులాట కూడా నింపాదిగా సాగేది కాదు. అందులో ఒక తొందర, తరుముడు ఉంటుంది, ముగింపు చేరాకే ఊపిరాడుతుందన్న వేగం ఉంటుంది. "నా పుస్తకాలేవీ వందపేజీలు దాటవు. నేను చెప్పదల్చుకున్నది అంతా కండెన్స్‌డ్‌గా ఉంటుంది. I hurry towards the end. చివరి వాక్యం కోసం పరిగెడు తుంటాను. అక్కడికి వచ్చాకా 'ఆహ్' అన్న రిలీఫ్" అంటారు. అప్పట్లో నేను పనిచేస్తున్న వెబ్‌మేగ జైన్‌కి ఒక కథ పంపితే ఆయన చేతి రాతని మొదటి సారి చూశాను. స్కూలు పిల్లలు వాడే లాంటి సింగిల్ రూల్ నోట్ బుక్‌లో ఎరుపు బాల్ పాయింట్ పెన్‌తో మూడేసి చుక్కల పంక్చువేషన్ ఎడా పెడా వెదజల్లుతూ రాశారు. అది ఎన్నో డ్రాఫ్ట్ అని అడిగితే "మొదటి డ్రాఫ్ట్" అన్నారు. ఆయనకు రచయితగా చాలా ఆలస్యంగా గుర్తింపు వచ్చింది. నలభై మూడేళ్ళ వయస్సులో ఆయన మొదటి నవల 'నేనూ –చీకటి' ఆంధ్ర ప్రభలో సీరియలైజ్ అయ్యింది. ఎప్పుడో ఇరవై ఏళ్ళ వయస్సులో ఉం డగా రాసిన 'రంగనాయకి లేచిపోయింది' అన్న మొదటి కథ పబ్లిష్ ఐనప్పుడు అది చదివి ఆయన గురువు దావూద్ సాహెబ్ అన్న మాటలే కాశీభట్లను ఆ తర్వాత పాతికేళ్ళ పాటు ఏమీ పబ్లిష్ చేయకుండా చేశాయి: "ఒరే నువ్వు చాలా బాగా రాస్తున్నావు. కానీ నీ మెదడింకా ఎదగాల్సి వుంది. దానికి నీకు పుస్తకాలకంటే మనుషులెక్కువ పని చేస్తారు. ప్రపంచాన్ని విస్తృతంగా పర్యటించటానికి ప్రయత్నించు. అధ్యయనం చేయి. రాసిన వాక్యాన్ని సపోర్ట్ చేసుకోగలవూ అన్నప్పుడే ఒక వాక్యాన్ని రాయి. పదిమంది పది ప్రశ్నలేస్తే ఆ పదిమందినీ కన్విన్స్ చేసేట్టు ఆ వాక్యం ఉండాలి. లేదంటే ఆ వాక్యాన్ని నీకై నువ్వు సపోర్ట్ చేసుకునేట్టుగా ఐనా ఉండాలి. అంతవరకూ రాయద్దురా," అన్నాడట. గురువు మాటని అక్షరాలా పాటించాడాయన. సైకిలెక్కి దేశమంతా తిరిగాడు. ప్రతి వాక్యం వెనుకా బలంగా నిలబడగలనన్న నమ్మకం వచ్చేదాకా రాయలేదు. అలా పాతికేళ్ళ పాటు దేన్నీ పబ్లిష్ చేయ కుండా నిశ్శబ్దంగా ఉండిపోయి, నలభై మూడో ఏట ఒకేసారి 'నేనూ–చీకటి' ప్రచురించేసరికి, తెలుగు సాహిత్య లోకం ఉలిక్కి పడింది. శేషేంద్ర శర్మ ఆ నవలని "బౌద్ధిక భూకంపం" అన్నారు.

## రాష్ట్రంలో డెంగీ మరణాలపై నిర్లక్ష్యం

దాచిపెడుతున్నారు..? ఎందుకు దాచిపెడుతున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరిపడా మందులు లేవు.. చాలా హాస్పిటల్స్‌లో ఒక్కో బెడ్‌పై ముగ్గురు, నలుగురు ఉండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని సీరియస్‌గా పరిగణించి, రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని సీఎస్ శాంతికుమారికి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## రజనీకాంత్, దురైమురుగన్ మధ్య మాటల యుద్ధం చల్లారినట్టేనా?

విమానాశ్రయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, మురుగన్‌తో తన సేహ్నం కొనసాగుతూనే ఉంటుందని, ఆయన ఏమి మాట్లాడినా అదేమంత పెద్ద విషయం కాదని చెప్పారు. దీనికి ముందు దురై మురుగన్ సైతం తమ మధ్య ఉన్న స్నేహాన్ని గుర్తు చేసుకుంటూ, రజనీ మాటే తన మాటని అన్నారు. తమ ఇద్దరి మధ్య జోక్‌లను ఎవరూ శత్రుత్వంగా భావించరని, ఇంతకుముందు ఎలాగ ఉన్నామో ఇప్పుడు కూడా తాము స్నేహితులుగానే ఉన్నామని చెప్పారు.

ఎవరేమన్నారు? మాటల యుద్ధం ఏమిటి?

రజనీకాంత్ ఇటీవల మాటల సందర్భంలో... "ఒక విషయం నాకు ఆశ్చర్యంగా ఉంటుంది. కొత్త విద్యార్థులను హ్యాండిల్ చేయడం పెద్ద విషయం కాదు. అయితే పాత విద్యార్థులను (సీనియర్ నేతలు) హ్యాండిల్ చేయడం ఆషామాషీ కాదు. ఇక్కడ (డీఎంకే) చాలా మంది పాత విద్యార్థులు అన్నారు. వారేమీ సాధారణ విద్యార్థులు కాదు. వారంతా అసాధారణ పాత విద్యార్థులు. వీరంతా ర్యాంక్ హోల్డర్లు. క్లాస్‌ను విడిచిపెట్టేదే లేదని చెబుతుంటారు. ముఖ్యంగా ఇక్కడ (డీఎంకే) దురై మురుగన్ ఉన్నారు. మనం ఏమీ చెప్పలేము. అయితే, ఇంత సమర్థవంతంగా అన్ని వ్యవహారాలను నడిపిస్తున్న స్టాలిన్‌కు మాత్రం హ్యాట్సాఫ్ చెప్పాలి" అని అన్నారు. డీఎంకే సీనియర్ నేతలపై రజనీకాంత్ చేసిన వ్యాఖ్యలపై దురై మురుగన్ అంతే ఘాటుగా సమాధానమిచ్చారు. "పళ్ళు ఊడిపోయినా సరే నటన కొనసాగిస్తున్న పాత నటుల వల్లే కొత్త నటులు అవకాశాలు కోల్పోతున్నారు" అంటూ కౌంటర్ ఇచ్చారు. కాగా, ఈ అంశం ముదరకుండా డీఎంకే యువజన, క్రీడాభివృద్ధి మంత్రి ఉదయనిధి స్టాలిన్ ఇటీవల సందర్భోచితంగా వ్యవహరించారు. యువకులంతా తమ వైపు (డీఎంకే) వచ్చేందుకు ఆసక్తిగా ఉన్నారనీ, వారికి చోటు కల్పించి, మార్గదర్శకం చేయడమే మన (డీఎంకే) పని అని చెప్పారు. రజనీకాంత్ ప్రసంగానికి చాలా ప్రశంసలు వచ్చాయని, ఆ ప్రసంగాన్ని మీరు కూడా వినాలంటూ పార్టీ యువజన కార్యకర్తల్లో జోష్ నింపారు.

## నిరుద్యోగులకు ప్రభుత్వం శుభవార్త

కంపెనీల మధ్య గ్యాప్ వస్తోందని పేర్కొన్నారు. ఇప్పుడు తాము నియామకాలు చేపడితే వాయిదా వేయాలని అంటున్నారని విపక్ష బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. వాళ్ల ఉద్యోగాలు పోయాకే నిరుద్యో గులు గుర్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని చూశారని మండిపడ్డారు. 90 రోజుల్లో 30 వేల మందికి నియామక పత్రాలు అందించామని ప్రస్తావించారు. దుక్కల్లాగా ఉన్న బావ, బామర్థులు నిరుద్యోగ యువత కోసం అమరణ నిరాహారదీక్ష చేయాలని రేవంత్ విమర్శిం చారు. మా ప్రభుత్వం కష్టపడి చదువుతున్న విద్యార్థుల కోసం పని చేస్తోంది. పదేళ్లలో అధికారం కోసం పని చేసి ఇవాళ వాళ్లు రాజకీయ నిరుద్యోగులు గా మిగిలిపోయారు. మా కోసం మేము పని చేయము. మా కర్తవ్యం తెలంగాణ సమాజం కోసం కష్టపడి చేయడం అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సెక్రటరీయేట్‌లో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. సివిల్స్‌కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఈ సాయాన్ని అందజేశారు. మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రూ.1 లక్ష చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. సింగరేణి సంస్థ సాయంతో ఈపథకం కింద సాయం అందించారు. గత ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏంటో పదేళ్లు కళ్లారా చూశామని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్ సర్వెంట్లు కావాలని ఆశిస్తున్నట్టు ఆయన చెప్పారు. సివిల్స్ ఉత్తీర్ణులై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులైతే మళ్లీ ఆర్థికసాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వివరించారు. ఇక 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అథ్లెట్లకు పతకాలు వచ్చేలా కృషి చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. సచివాలయంలోకి ఎవరూ రాకుండా గతంలో పోలీసు పహారా ఉండేదని, గత ప్రభుత్వం నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. నైపుణ్యాలు లేకపోవడంతోనే నిరుద్యోగ సమస్య పట్టిపీడిస్తోందని అన్నారు. యంగ్ ఇండియా వర్సిటీ ద్వారా 2 వేల మందికి శిక్షణ ఇస్తామని, యంగ్ ఇండియా వర్సిటీలో ఏటా 20వేల మందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. వచ్చే విద్యాసంవత్సరంలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తామని, ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ సిద్ధమవుతాయని అన్నారు. అయితే గత ప్రభుత్వం వర్సిటీలను నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. త్వరలో అన్ని వర్సిటీలకు నూతన వీసీలను నియమిస్తామని సీఎం రేవంత్ తెలిపారు. వర్సిటీల్లోని అన్ని ఖాళీ పోస్టులను త్వరలో భర్తీ చేస్తామని, కొందరు ఉద్దేశపూర్వకంగానే నిరుద్యోగులను రెచ్చగొడుతున్నారని, రాజకీయ లబ్ది కోసమే నిరుద్యోగులను వాడుకుంటున్నారని అన్నారు. ఉద్యోగ అర్హత పరీక్షలను వాయిదా వేస్తే నిరుద్యోగులకే నష్టమని, నిరుద్యోగులు చెప్పింది వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, తమ ప్రాధాన్యత రైతులు, విద్యార్థులేనని రేవంత్ పేర్కొన్నారు. నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. 'చదువుకు తగిన నైపుణ్యాలు లేకపోవడంతో చాలా మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 25 నుంచి 30 ఎకరాల్లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేస్తాం.అని రేవంత్‌రెడ్డి అన్నారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి ప్రభుత్వరంగ సంస్థ సింగరేణి కాలరీస్ నిధులు సమకూరుస్తోంది. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎంపి రఘురామిరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరాం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకే ముప్పు తిప్పలు పెడుతున్న సంజయ్ రాయ్

సమాధానాలను చెప్పినట్లు తెలుస్తోంది. పాలిగ్రాఫ్ పరీక్ష సందర్భంగా సీబీఐ అధికారులు నిందితుడికి ఆధారాలు చూపించినప్పుడు.. ఆ సమయంలో తాను అక్కడ లేనని చెప్పడం చర్చనీయాంశంగా మారింది. తాను వెళ్లేసరికి డాక్టర్ చనిపోయి ఉందని, దాంతో తనకు భయమేసి అక్కడి నుంచి పారిపోయాయని అన్నాడట.

సంజయ్ న్యాయవాది ఆరోపణలు.. నిందితుడు సంజయ్ రాయ్‌కి పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించే సమయంలో అతడి తరఫు డిఫెన్స్ న్యాయవాది లేకపోవడం చర్చకు దారి తీసింది. దీనిపై నిందితుడి లాయర్ స్పందించారు. పాలిగ్రాఫ్ పరీక్ష ఎక్కడ నిర్వహిస్తామన్నది అధికారులు తమకు ముందస్తు సమాచారం ఇవ్వలేదని.. ఇది మానవహక్కుల ఉల్లంఘన కిందకే వస్తుందని ఆయన ఆరోపించారు.

పూటకో మాట.. అధికారులకు తిప్పలు...

సంజయ్ రాయ్ మానసిక పరిస్థితిపై అధికారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కావాలనే అతను అబద్ధాలు చెబుతున్నాడా..? లేదంటే మానసిక పరిస్థితి సరిగ్గాలేదా..? అనేది అధికారులు తేల్చుకోలేకపోతున్నారు. కేసు నమోదయ్యాక సంజయ్‌ని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేయగా.. డాక్టర్‌ను తాను అత్యాచారం చేసినట్లు కోల్‌కతా పోలీసుల ముందు చెప్పాడు. ఆ తరువాత సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీకి చెందిన వైద్య బృందం కూడా నిందితుడి మానసిక తీరును విశ్లేషించింది. ఇందులో అతను ఆ ఘటనను పైసగుచ్చినట్లు గుక్కతిప్పకుండా చెప్పాడని, అప్పుడు అతడిలో పశ్చాత్తాపమే కనిపించలేదని కేసు దర్యాప్తులో పాల్గొన్న ఓ సీబీఐ అధికారి తెలిపారు. అయితే అతడ్ని కోర్టులో హాజరుపరిచినపుడు, తాను ఏ తప్పూ చేయలేదని.. కావాలనే ఈ కేసులో తనను ఇరికించారని ఏడవడం చర్చనీయాంశం అయింది. ఇలా పూటకో మాట చెబుతూ అధికారులకే పరీక్ష పెడుతున్నాడు. దీంతో విచారణ చేసే అధికారులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు.

## జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితా విడుదల

శ్రీగుఫ్వారా–బిజ్‌బెహరా – సోఫీ యూసుఫ్, రాంబన్ – రాకేష్ఠాకూర్, బనిహాల్ – సలీం భట్, శ్రీ మాతా వైష్ణో దేవి – రోహిత్ దూబేలను పార్టీ బరిలోకి దించింది. జేపీ నడ్డా అధ్యక్షతన బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. 2024లో జరగనున్న జమ్మూ కాశ్మీర్ శాసనసభ ఎన్నికలకు అభ్యర్థుల పేర్లను కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదించింది.

ఆర్టికల్ రద్దు, తరువాతి పరిణామాలు..

90 అసెంబ్లీ నియోజకవర్గాలున్న జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు 3 దశల్లో... సెప్టెంబరు 18, 25, అక్టోబర్ 1 తేదీల్లో పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 4న ఫలితాలు విడుదలవుతాయి. ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత కశ్మీర్‌లో జరుగుతున్న మొదటి ఎన్నికలు ఇవే. 2014లో జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో ఈ రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతం కాదు. ఆ ఎన్నికల్లో పీడీపీ 28, భారతీయ జనతా పార్టీ 25, జమ్మూ కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ 15, కాంగ్రెస్ 12 సీట్ల చొప్పున గెలుచుకున్నాయి. తర్వాత పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ), బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. ఆ తరువాత జమ్మూ కాశ్మీర్‌లో అమల్లో ఉన్న ఆర్టికల్ 370ని కేంద్రం ఆగస్ట్ 5, 2019 రద్దు చేసి.. జమ్ముకశ్మీర్, లధక్ అనే కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. దాదాపు 10 ఏళ్ల తరువాత మళ్లీ అక్కడ ఎన్నికలు జరుగుతున్నాయి.

## లద్దాఖ్‌లో కొత్తగా ఐదు జిల్లాలు ఏర్పాటు

ఏర్పాటు చేయనున్నాం. దీని ద్వారా పాలన మరింత పటిష్టం అవుతుంది. ఇకపై ప్రతి ఇంటికీ ప్రభుత్వ ఫలాలు మెరుగ్గా అందుతాయి. లద్దాఖ్ ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నాం" అని రాసుకొచ్చారు. రెవెన్యూ సదస్సులు చాలా ఉపయోగ పడతాయని బొప్పరాజు పేర్కొన్నారు. భూ సమస్యలను ఛాలెంజ్‌గా తీసుకుని పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగి ఇందులో భాగస్వామ్యం కావాలని.. మన శాఖను పటిష్ఠం చేయాలన్నారు. పురాతన శాఖ రెవెన్యూ శాఖలో అనేక రికార్డులు ఉన్నాయన్నారు. ఆ రికార్డులు భద్రపరిచే వ్యవస్థ నేడు ఉందా? అని ప్రశ్నించారు. గత ఐదు సంవత్సరాలలో నిర్మాణంలో ఉన్న కార్యాల యాలు కాంట్రాక్టర్‌ల వద్దే ఉన్నాయన్నారు. అనేక రెవెన్యూ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఈ రికార్డుల భద్రతకు రికార్డు అసిస్టెంట్ పోస్ట్ ఇవ్వాలన్నారు. పదేళ్లుగా అడుగుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అసలు రెవెన్యూ కార్యాలయాలకు ఒక వాచ్ మెన్ కూడా లేరన్నారు. వందలాది రికార్డులు ఉండే కార్యాలయాలకు భద్రత అవసరం లేదా? అని బొప్పరాజు ప్రశ్నించారు. ఉద్యోగులు చేసే పనికి, కార్యాలయం నిర్వహణకు ఖర్చులు ఉంటాయని.. నెలకు 54 రూపాయలు ఇస్తే ఎలా నిర్వహించాలని ప్రశ్నించారు. వీవీపీలు వస్తే లక్షల రూపాయలు బడ్జెట్ అవుతుందని.. అదంతా ఎక్కడి నుంచి తేవాలని నిలదీశారు. సిసి కెమెరాలు పెట్టాలని ఆదేశాలు ఇచ్చారని.. నిధులు మాత్రం ఇవ్వలేదన్నారు. మదనపల్లి ఫైళ్లు దహనం కేసులో ఎవరు దోషులోఇంకా తేలలేదని.. ఉద్యోగులంతా భయపడిపోతున్నారన్నారు. యాక్సిడెంట్ కాదు ఇన్సిడెంట్ అన్నారని.. విచారణ పూర్తి అయ్యాక వాస్తవాలు చెప్పాలన్నారు. ఏ ప్రభుత్వ ఉద్యోగి ఉద్దేశపూర్వకంగా తప్పు చేయడుని.. మీడియా కూడా ఆలోచన చేసి నిర్ధారణ అయ్యాక వార్తలు వేయాలని బొప్పరాజు విజ్ఞప్తి చేశారు.

## దమ్ముంటే పాతబస్తీ ఆక్రమణలు కూల్చేయండి

కారణం ఇతర అంశాలు పక్కదారి పట్టించేందుకేనని మహేశ్వర రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. కూల్చివేతల గురించి జనం చర్చించుకుంటుంటే.. ఇతర అంశాల గురించి మాట్లాడే అవకాశం ఉండదని వివరించారు. ప్రజా సమస్యలు పక్కదారి పట్టించేందుకే హైడ్రాను తెరపైకి తీసుకొచ్చారని మండిపడ్డారు. రుణమాఫీ కాక రైతులు ఇబ్బంది పడ్డారని మహేశ్వర రెడ్డి గుర్తుచేశారు. రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తలోక విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రుణమాఫీ అయ్యింది ఎంత..? ఇంకా ఎంతమందికి రుణం మాఫీ చేయాల్సి ఉందని మహేశ్వర రెడ్డి నిలదీశారు. రూ.31 వేల కోట్లు మాఫీ చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు. మంత్రులెమో రూ.17 వేల కోట్లు మాఫీ చేశామని అంటున్నారు. ఈ రెండు ప్రకటనల్లో ఏది నిజం..? ఎవరి మాటలను నమ్మాలని నిలదీశారు. మంత్రివర్గంలో ఓ ఫేక్ మంత్రి ఉన్నారని సంచలన ఆరోపణలు చేశారు.

## హైడ్రా కూల్చివేతలు సమర్థనీయమే

కావడం లేదు. అందుకే అరగంటపాటు వర్షం కురిస్తే నగరం ముంపునకు గురయ్యే పరిస్థితి వస్తోంది. హైడ్రా పేరుతో పేద, మధ్యతరగతి ప్రజల ఇళ్లను కూల్చుతున్నారు. వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారు. ఆయన పులి మీద నుంచి దిగొద్దు.. దిగితే మింగేసే ప్రమాదం ఉంది. చెరువుల్లో నిర్మించిన ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేస్తున్నాయి. ప్రభుత్వ భూములను కార్పొరేట్ శక్తులు కబ్జా చేసి కార్యాలయాలు నడుపుతున్నాయి. ఈ అంశంపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని నారాయణ డిమాండ్ చేశారు. భాజపాయేతర రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందనినారాయణ అన్నారు. దేశంలో ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తున్నారని విమర్శించారు. అదానీకి సెబీ దాసోహమైందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# పోచమ్మ తల్లి దేవాలయా దారి చదును

## - కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గొడిశాల వేణు గౌడ్



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: గ్రామదేవత దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారని ఆ దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గోడిషాల వేణు గౌడ్ అన్నారు.మండలంలోని పెద్దమడూరు గ్రామంలోని గౌడ కులస్తుల అరాధ్య దైవమైన శ్రీ పోచమ్మ తల్లి పురాతన దేవాలయానికి సోమవారం కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గోడిషాల వేణు గౌడ్ తన సొంత ఖర్చుతో మొరం పోయించి దారి చదును చేపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానవాళికి మనశ్శాంతి దొరుకుతుందని అన్నారు.ఆలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.పురాతనమైన పోచమ్మ తల్లి దేవాలయ దారికి మొరంతో చదువు చేయించిన వేణు గౌడ్ ను గౌడ కులస్తులు గ్రామ ప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు గోడిషాల నరసయ్య మామిళ్ళ ప్రశాంత్ గోడిశాల యాదగిరి గోడిశాల శివ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

## - సీఐ జి వేణు

**- తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు**

**- నెంబర్ ప్లేట్ లేని వాహనాలు కనిపిస్తే వెంటనే కేసు నమోదు చేసి సీజ్ చేస్తాం**

**- డ్రగ్స్ గంజాయి గుట్కా లాంటి మారకద్రవ్యాలు తరలిస్తే కఠిన చర్యలు**



స్టేషన్ ఘనపూర్: తెలంగాణ ముచ్చట్లు : రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు కచ్చితంగా పాటించాలని స్టేషన్ ఘనపూర్ పోలీస్ సూచించారు సోమవారం సీఐ వేణు ఆదేశాల మేరకు ఏఎస్ఐ రాజమౌళి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వాహన తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన తెలంగాణ ముచ్చట్లు పత్రికతో మాట్లాడారు. వివిధ పనులు అవసరాల కోసం బయటికి వెళ్లిన ప్రజలు సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలిమెంట్ లేకపోవడం వల్ల విలువైన ప్రాణాలు కోల్పోతున్నారు వారి కుటుంబాలు అనాధలుగా మిగులుతున్నారని ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెంట్ వినియోగించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడుపుతే పట్టుబడినప్పుడు సంబంధించిన ల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ముఖ్యంగా నెంబర్ ప్లేట్ లేకుండా కనిపించే వాహనాలను, ప్రధానంగా ట్రాక్టర్లు అధికంగా కనిపిస్తున్నాయి. పట్టుబడినప్పుడు సీజ్ చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో డ్రైవింగ్, రాంగ్ రూట్లో డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా వంటి నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయ్యోద్దని,హొ జాగ్రత్తగా డ్రైవ్ చేయండి, మీ కుటుంబాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. డ్రగ్స్ గంజాయి గుట్కాలు లాంటి మాదకద్రవ్యాలకు వాహనాలపై తరలించిన వాటిని వాడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రజాక్ పాషా, హెడ్ కానిస్టేబుల్ యాకాంబరం, సిబ్బంది మగ్గం, గౌస్ పాషా, గోవింద్, గన్ మెన్ కుమార్. రవికుమార్ లు పాల్గొన్నారు.

# ఎల్లయ్య కుటుంబానికి నల్ల శ్రీరాములు పరామర్శ



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: దేవరుప్పుల మండలం,గొల్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్ట ఎల్లయ్య అనారోగ్యంతో గత మూడు రోజుల క్రితం మరణించగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ సోమవారం వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల వెంకన్న,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసారపు ధర్మారెడ్డి,ఓడపెల్లి రవీందర్,బోనగిరి యాకస్వామి,అంజయ్య,రాంచంద్రారెడ్డి,నడిదే చెలమా రెడ్డి, ఉప్పుల ఉప్పలయ్య, ఉప్పుల మహేష్,తదితరులున్నారు.

# ఆపదలో ఉన్న వారికి అండగా 108

- 24 గంటలు అందుబాటులో సేవలు
- జిల్లా వ్యాప్తంగా చక్కని సేవలను అందిస్తున్న 108
- ఎందరికో ప్రాణదానం చేసిన 108
- వాహనంలో అందుబాటులో సమర్థవంతమైన సిబ్బంది
- జీపీఎస్ సహాయంతో సేవలు మరింత మెరుగు







మహబూబాబాద్,తెలంగాణ ముచ్చట్లు: ఆపదలో ఉన్నవారికి అండగా 108 అంబులెన్సులు నిలుస్తున్నాయి. దేశవ్యాప్తంగా 24 గంటలు అత్యవసర సేవల కోసం ఉచితంగా కాల్ చేయగల టోల్ ఫ్రీ నెంబరు 108. కాగా ఈ 108 సర్వీసులు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా చక్కని సేవలు అందిసన్తూ అందరి ప్రశంసలు అందుకుంటుంది. క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రులకు చేర్చడం ద్వారా ఎందరికో ప్రాణదానం చేస్తుంది 108.

**ఎలా పనిచేస్తుందంటే.....**

ఎవరైనా 108కు కాల్ చేసి ఆపదలో ఉన్నామని తెలియజేస్తే వారికున్న జీపీఎస్ సహాయంతో దగ్గరలోని అంబులెన్స్ సంఘటన స్థలానికి 18-20 నిమిషాల్లో చేరుకుంటుంది. అంతేగాక అత్యవసర పరిస్థితులలో ఉన్న వ్యక్తులకు సిబ్బంది తక్షణమే వైద్య సేవలను అందిస్తారు. తదుపరి చికిత్స కోసం ఆసుపత్రులకు సకాలంలో చేరవేస్తారు. ఆసుపత్రికి చేరే వరకు సైతం అంబులెన్స్ లో ఆసుపత్రి స్థాయికి ఏ మాత్రం తీసిపోకుండా వైద్యంను అందిస్తారు. ఇందుకోసం 108 అంబులెన్స్ లో శిక్షణ పొందిన ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్ (ఈఎంటీ), వాహనాన్ని సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చగల సమర్థవంతుడైన పైలట్ లు ఉంటారు.

**సౌకర్యాల వివరాలు.. :**

అత్యవసర రోగులు, బాధితులకు చికిత్స అందిస్తూ ఆసుపత్రికి చేర్చడానికి 108 అంబులెన్స్ లో అవసరమైన అన్నిరకాల వైద్యపరికరాలు ఉంటాయి. గ్లూకోమీటర్, బీపీ ఆపరేటర్, ధర్మమీటర్, విషం తాగిన వారికి చికిత్స అందించడానికి సక్షన్ ఆపరేటర్, గుండెపోటు బాధితులకు షాకింగ్ చికిత్స అందించడానికి కార్డియాక్ ఏఈడీ యంత్రం, ఆక్సిజన్, స్ట్రెచర్, కాలుచేతులు విరిగి లేవలేనివారికి స్కూప్ స్ట్రెచర్, ప్రమాదంలో వెన్నుపూస విరిగి కదలలేని వారికి స్పైన్ బోర్డు తదితర వైద్య పరికరాలు ఉంటాయి. ఆసుపత్రిలో చేర్చేవరకు ఆ పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు ఈఎంటీలు ప్రాథమిక చికిత్స అందిస్తారు.

**జీపీఎస్ సంకేతికతతో సేవలు....**

అత్యవసర అంబులెన్స్ సేవలలో జీపీఎస్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. అందరికీ ట్యాబ్లు ఇచ్చారు. ప్రతి అంబులెన్స్ ఈఎంటీ ట్యాబ్ ఆధారంగా సేవలను అందిస్తారు. ఉదాహరణకు మహబూబాబాద్ నుంచి ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి బాధితుడిని తీసుకొచ్చిన 108 అంబులెన్స్ తిరిగి వెళ్తున్నప్పుడు ఆ సమయాన్ని ట్యాబ్లో నమోదుచేస్తారు. ఆ అంబులెన్స్ వెళ్తున్నప్పుడు దాని పరిసరాల్లో ఏదైనా సంఘటన జరిగితే దానికి వెంటనే సమాచారం వెళ్తుంది. అందులో ఆ బాధితులను ఆసుపత్రికి తిరిగి చేరుస్తారు. దీంతో ఇతర సేవలో ఉన్న అంబులెన్స్ వచ్చే వరకు జాప్యం జరుగదు.

### 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**బత్తిని మహేష్ (మహబూబాబాద్ జిల్లా మేనేజర్)**



జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజలు 108 సేవలను సద్వినియోగం చేసుకోవాలి. ఫోన్ చేసిన 20 నిమిషాలలోపు అంబులెన్స్ సంఘటన స్థలానికి చేరుకొని అత్యాధునిక చికిత్సను అందిస్తూ ఆసుపత్రికి తరలిస్తాము. అందువల్ల బాధితుడికి మెరుగైన వైద్యం అంది ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

# డెంగ్యూ జ్వరంతో చిన్నారి మృతి

- గ్రామంలో విజృంభిస్తున్న జ్వరాలు
- వైద్య అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రజల వేడుకోలు
- గ్రామంలో ప్రత్యేక మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలనీ గ్రామస్థుల వినతి



ప్రవళిక ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నప్పటి దృశ్యం



ప్రవళిక ఫైల్ ఫోటో

ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు: డెంగ్యూ జ్వరం భారీన పడి ప్రవళిక అనే 11ఏళ్ల చిన్నారి మృతి చెందిన సంఘటన మండలంలో తాటికాయల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళ్తే ...తాటికాయల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు పెసరు స్వామి కూతురు పెసరు ప్రవళికి గత నాలుగు రోజుల క్రితం జ్వరం రాగ హన్మకొండలోని ప్రయివేట్ ఆసుపత్రిలో చూపించగా పరీక్షలు నిర్వహించి డెంగ్యూ ఫీవర్ గా నిర్ధారించారు.మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని రెయిన్ బో హాస్పిటల్ చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం చిన్నారి మృతి చెందింది.ఈ విషాదకర సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పెసరు స్వామికి ఒక కూతురు,ఒక కుమారుడు ఉన్నారు.కుమారుడు కూడా జ్వరంతో బాధపడుతుండడం గమనార్హం.

**గ్రామంలో విజృంభిస్తున్న జ్వరాలు**

తాటికాయల గ్రామంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి.ఇప్పటికే సుమారు 20 మంది వరకు జ్వరాన భారిన పడి వైద్యం పొందుతున్నారు. అందులో కొందరికి డెంగ్యూ ఫీవర్ తోబాధపడుతున్నట్లుగా తెలుస్తోంది.ఇప్పటికైనా వైద్య శాఖా అధికారులు ప్రత్యేక చొరవ చూపి,గ్రామంలో ప్రత్యేక మెడికల్ వేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# ఎస్సై సృజన్ కుమార్ ను కలిసిన ఆర్ఎంపీ,పిఎంపి సభ్యులు



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల: దేవరుప్పుల మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన యు.సృజన్ కుమార్ ను ఆర్.ఎం.పి పిఎంపి రాష్ట్ర కార్యవర్గ మండల సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జనగామ జిల్లా అధ్యక్షుడు పసునూరి సత్యనారాయణ,దేవరుప్పుల మండల ఆర్ఎంపీ,పిఎంపి అధ్యక్షుడు మేకపోతుల వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు గుండు సుధాకర్,కార్యదర్శి సాధు రఘునాథ్ రెడ్డి,కోశాధికారి తీగల సత్యనారాయణ,సభ్యులు గరిగంటి ప్రభాకర్,కొంగ సతీష్,కర్రే శ్రీశైలం,చింతకింది మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సంస్కృతికి చిహ్నాం బోనాలు

## - గ్రామ ప్రజలందరికీ పోచమ్మ తల్లి బోనాల పండుగ శుభాకాంక్షలు

## -వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో నేడు అనగా మంగళవారం జరిగే పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి గ్రామం ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆషాడం మాసంలో జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి చిహ్నంగా భావిస్తు... పసుపు కుంకుమలతో అందంగా అలంకరించి జ్యోతిని వెలిగించిన బోనాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారని, అత్యంత వైభవంగా బోనాల పండుగ నిర్వహిస్తారని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామంలోని పోచమ్మ తల్లికి బోనాల సమర్పించి, భక్తులు మొక్కులు చెల్లించి భక్తిశ్రద్ధలతో సంతోషంగా బోనాల పండుగను జరుపుకోవాలని అన్నారు. గ్రామ ప్రజలందరికీ పోచమ్మ తల్లి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీకృష్ణుని ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

## -కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము




గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : భగవద్గీత ద్వారా మానవాళికి కాలాతీత జ్ఞానాన్ని ప్రసాదించిన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని భక్తి శ్రద్దలతో జరుపుకొంటున్న వారందరికీ గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఇంటిల్లిపాదికీ ఆ శ్రీకృష్ణుడు ఆనంద, సౌభాగ్యాలను, అద్భుత విజయాలను అనుగ్రహించాలన్నారు. దుష్టశిక్షణ.. శిష్ట రక్షణ.. గీతోపదేశంతో మానవాళికి దిశానిర్దేశం చేసిన కృష్ణ పరమాత్ముడు జన్మించిన రోజైన కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణభగవానుడి ఆశీస్సులు అందరికీ కలగాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. మానవాళికి కర్తవ్యబోధ చేసిన భగవద్గీత.. సన్మార్గానికి కలకాలం అండగా ఉంటుందనీ.... అటువంటి భగవద్గీతను ప్రసాదించిన భగవాన్ శ్రీకృష్ణుడి పుట్టినరోజు అందరికీ పర్వదినమని, ప్రతి ఒక్కరు భగవద్గీత బోధనలు ఆచరిస్తూ, ప్రేమ తత్వాన్ని కలిగి ఉండాలని ఎమ్మెల్యే రాము ఒక ప్రకటనలో తెలిపారు.

# పుల్లేరు కాలువలో పడి బాలుడు మృతి



గుడ్లవల్లేరు, తెలంగాణ ముచ్చట్లు : గుడ్లవల్లేరులోని పుల్లేరు కాలువలో స్నానం చేస్తూ ఆదివారం గల్లంతైన బాలుడి మృతదేహాన్ని ఏపీ ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సోమవారం గుర్తించాయి. వివరాల్లోకి వెళ్తే.. స్థానిక నీలకం రేశ్వరపురానికి చెందిన కోలాజోషి(17) తన ఇంటికి సమీపంలోని పుల్లేరులో స్నానానికి దిగి లోపలికి వెళ్లి పడిపోయాడు. కాల్వలో నీరు ఎక్కువగా ఉండడం, ఈత రాకపోవడంతో మునిగిపోయాడు. అతనితో పాటు వచ్చిన స్నేహితులు ఇద్దరు షాంపూ కొనేందుకు వెళ్లగా ఒక్కడే స్నానం చేస్తున్నాడు. చివరి నిమిషంలో జోషి చేతులు పైకి ఎత్తడంతో సమీపంలోని వారు గుర్తించారు. అప్పటికే గల్లంతవ్వడం, నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో ఏమీ చేయలేకపోయారు. వీఆర్వో కోటప్రోలు ప్రకాశ్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో గుడివాడ అగ్నిమాపక సిబ్బంది, విజయవాడ నుంచి ఏపీ ఎస్డిఆర్ఎఫ్ బలగాలు వచ్చి తాత్కాలిక గాలిబోట్లు, లైఫ్ జాకెట్లతో గాలింపు చేపట్టగ జోషి మృతదేహాన్ని సోమవారం ఉదయం గుర్తించారు. మృతదేహాన్ని చూసిన కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగిపోయారు.

# ఏజెన్సీ ప్రాంతంలో గవర్నర్ పాలన కొనసాగించాలి

## - జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి

## - ఏజెన్సీ చట్టాల పరిరక్షణకై ప్రభుత్వం చొరవ చూపాలి...

## - ఏజెన్సీ ప్రాంతానికి గిరిజనేతరుల వలసలను నిరోధించాలి...

## - 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి



తెలంగాణ ముచ్చట్లు(నూగురు): వెంకటాపురం ములుగు జిల్లా మండలంలోని ఏజెన్సీ ప్రాంతమైన కమ్మరిగూడెం గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది.గ్రామ యూత్ అధ్యక్షులు పర్శిక అనిల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనేం సాయి పాల్గొని మాట్లాడుతూ. 5,6 షెడ్యూల్ ప్రాంతాన్ని గవర్నర్ పాలన కొనసాగించాలి అన్నారు. షెడ్యూల్ భూభాగం అంతటిని పరిపాలించే అధికారం ఒక గవర్నర్ కు మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. 5వ షెడ్యూలు భూభాగంలో 1/70 చట్టానికి విరుద్ధంగా వలస నిరోధక చట్టాలు ఉన్నప్పటికీ,గిరిజనేతరులు షెడ్యూల్ భూభాగంలోకి విచ్చలవిడిగా వస్తున్నారని యద్దేవ చేశారు.ప్రభుత్వ భూములను దౌర్జన్యంగా కబ్జా చేసన్తూ,రియల్ ఎస్టేట్ వ్యాపారాలుబిస్టిస్తున్నారని ఆరోపించారు.ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్న ఏ అధికారి కూడా స్పందించకపోవడం చాలా దుర్మార్గం అని ఆయన అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఆదివాసులు జీవనం కోసం కొంత భూమిలో గుడిసెలు నిర్మించుకొని జీవనం కొనసాగించాలనుకుంటే అధికారులు మాత్రం వాటిని అక్రమ నిర్మాణాలంటూ వాటిని తొలగిస్తున్నారు కానీ గిరిజన నేతలు అక్రమంగా నిర్మాణాలు అక్రమ నిర్మాణాలపై ఎందుకు నోరు మెదపడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. గిరిజన నేతలు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తూ వాటిలో నిర్మాణాలు చేస్తున్న వాటిపై ఇంతవరకు ఎస్టీఆర్ కేసులు నమోదు చేయకుండా చేయకుండా ఆకాశం వైపు దిక్కులు చూస్తున్నారు తప్ప ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని అన్నారు1/70 చట్టాన్ని నిర్వీర్యం చేయటంలో అధికారులే పెద్ద పాత్ర పోషిస్తున్నారని హేతువ పలికారు.ఎన్ని ప్రభుత్వాలు మారినప్పటికీ ఆదివాసి చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేసే దిశగా ఏ ముఖ్యమంత్రి చొరవ చూపడం లేదని ఆయన మండిపడ్డారు.కోనేరు రంగారావు గారి శ్రీకృష్ణ సిఫారసు కమిటీ చెబుతున్న ఆదేశాలను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవటం లేదని డిమాండ్ చేశారు.శ్రీకృష్ణ సిఫారసు కమిటీ 2002లో ఆదివాసీలు అడవిని భూమిని నీటిని నమ్ముకొని ఉన్నారని.వారి పై ఎటువంటి దాడులు చేయవద్దని వాళ్ల భూములను ప్రభుత్వం లాక్కోవద్దని చెబుతుందని మరోసారి గుర్తుచేశారు. షెడ్యూలు ప్రాంతాలను గవర్నర్ పరిపాలన కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.వెంకటాపురం మండల కేంద్రంలో గతంలో ఐఏఎస్ అధికారి సబ్ కలెక్టర్ విపి గౌతమ్ కొంత ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి దిమ్మలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించారు అలా గుర్తించిన భూములు ఇప్పుడు గిరిజనేతరుల కబంధ హస్తాల్లోకి చేరాయని, గతంలో ఐఏఎస్ ఆఫీసర్ దిమ్మలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ భూముల పై సమగ్ర విచారణ నిర్వహించి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసులు పూనేం అర్జున్,రమేష్,కాశీనాథ్, పర్శిక బాబురావు,పాల్గొన్నారు

# ఏటీఎంలో చోరీకి ప్రయత్నించిన నిందితులు ఇద్దరు అరెస్టు



ముదినేపల్లి,తెలంగాణ ముచ్చట్లు : ముదినేపల్లి వై జంక్షన్ లో యాక్సిస్ బ్యాంక్ ఎటిఎం లో 14వ తేదీన దొంగతనానికి ప్రయత్నించిన కేసులో ముద్దాయిలు అయిన బెండి రామకృష్ణ మరియు బెండి లక్ష్మీనారాయణ అను వారిని ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ , ఏలూరు డిఎస్పీ శ్రావణ్ కుమార్ ఆదేశాలతో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి కైకలూరు రూరల్ సిఐ బి కృష్ణ కుమార్ పర్యవేక్షణలో సోమవారం ఉదయం ముదినేపల్లి వెంకట్ కుమార్ అరెస్ట్ చేయడం జరిగింది. ఈ కేసులో ముద్దాయిలైన రామకృష్ణ, లక్ష్మీనారాయణ సొంత అన్నదమ్ములు. వీరిది మండవల్లి మండలం పుట్లలచెరువు గ్రామము. ముద్దాయిల్లో చిన్నవాడైన రామకృష్ణ ఆన్ లైన్ బెట్టింగులకు అలవాటు .వాడికి సుమారు రూ.మూడు లక్షల వరకు అప్పులు చేయడం జరిగింది ఈ అప్పులు ఎలాగైనా తీర్చాలని ఉద్దేశంతో హైదరాబాద్లో పెయింటింగ్ పనిచేస్తున్న రెండవ ముద్దాయి అయినా లక్ష్మీనారాయణకి ఫోన్ చేసి ముదినేపల్లి వై జంక్షన్ లో ఆక్సిస్ బ్యాంకులో దొంగతనం చేద్దామని చెప్పి వారి అన్నను ప్రేరేపించి హైదరాబాద్ నుంచి ముదినేపల్లి పిలిపించాడు. 15వ తేదీ తెల్లవారుజామున సుమారు ఒంటిగంట ప్రాంతంలో లక్ష్మీనారాయణ ఏటీఎం పై బిల్డింగ్ లో కాపలాగా ఉంచి రామకృష్ణ ఏటీఎం యొక్క కరెంటు వైర్లు కట్ చేసి ఏటీఎంలోకి ప్రవేశించి ఏటీఎం ను ధ్వంసం చేసి దొంగతనం చేసి ఏటీఎంలో ఉన్న నగదు దోచుకోవాలనే ప్రయత్నం చేశాడు. ఏటీఎం లో ఉన్న అల్లారం మోగి ఆ శబ్దానికి ముద్దాయిలు ఇద్దరు అక్కడినుంచి పారిపోయి వేరు వేరు ప్రదేశాల్లో తలదాచుకున్నారు ఈ విషయమై పోలీస్ స్టేషన్ కి రాబడిన సమాచారం పై ముదినేపల్లి ఎస్ఐ వెంకట్ కుమార్ ఎస్పీ శ్రీ ప్రశాంత్ కిషోర్ ఆదేశాల ప్రకారం మూడు టీములుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిని గుర్తించడం జరిగింది. ముద్దాయిలైన బండి రామకృష్ణ మరియు లక్ష్మీనారాయణ అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన చేతి గ్లౌజులు , సుత్తి ,రాడు, కటింగ్ ప్లేయర్లు స్వాధీనం చేసుకుని వారిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కైకలూరు జే ఎఫ్ సి ఎం వారి ముందు ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ కేసులో ఎలాంటి క్లూ లేకపోయినా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఈ కేసును చాలెంజ్ గా తీసుకుని ముద్దాయిలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ వెంకట్ కుమార్ , కానిస్టేబుల్ బి నాగబాబు ను జిల్లా ఎస్పీ గ మరియు డీఎస్పీ కైకలూరు సిఐ ప్రత్యేకంగా అభినందించారు.

# జిల్లా ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

## భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

తిరుపతి జిల్లా,తెలంగాణ ముచ్చట్లు : ప్రశాంత వాతావరణంలో భక్తులందరూ సంతోషంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొనాలి. జిల్లా వ్యాప్తంగా ఉన్న శ్రీ కృష్ణ ఆలయాల్లో కూడా జన్మాష్టమి ఉత్సవాలకు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు. శ్రీకృష్ణ స్వామి వారి దివ్య ఆశీస్సులు ఏళ్ళ వేళలా ప్రజలపై ఉండాలి. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఐపిఎస్.మన రాష్ట్రంలోనే తిరుపతి నగరంలో చాలా పెద్ద శ్రీకృష్ణ దేవాలయం ఉన్నది. శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నవి. వీటిని దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ తిరుపతి ఇస్కాన్ టెంపుల్ ను సందర్శించి, శ్రీకృష్ణ స్వామివారిని దర్శించుకుని భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొనేందుకు అశేషంగా వచ్చే భక్తులకు అందరికీ ఇలాంటి ఇబ్బంది కలగకుండా అదనపు ఎస్పి శ్రీ నాగభూషణరావు ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సాధారణంగానే తిరుపతికి వేలాది మంది యాత్రికులు, వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే ఈ రెండు రోజులు మాత్రం ఇస్కాన్ రోడ్డులో భక్తుల రద్దీ కారణంగా సాధారణ ప్రజలకు, తిరుమలకు వెళ్లే యాత్రికులకు అనుమతి లేదు. ప్రత్యామ్నాయ మార్గాలను తెలుపుతూ ఇదివరకే రోడ్డు మ్యాప్ ను ప్రజాహితార్థం పత్రికా ప్రకటన ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేశామన్నారు. ఇస్కాన్ గుడికి వచ్చే దారులన్నింటిలో కేవలం ఇస్కాన్ టెంపుల్ కు వచ్చే భక్తులను మాత్రమే అనుమతి ఉంటుందీ.. కావున మిగతా యాత్రికులు, స్థానిక ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలను చూపుతూ డైవర్షన్ సూచిక బోర్డులను ఏర్పాటు చేసి, పటిష్టమైన బందోబస్తు నడుమ భక్తులకు సులభతరంగా స్వామీ వారి దర్శన భాగ్యం కలిగే విధంగా ఆలయ అధికారులు సిబ్బందితో కలిసి ఏర్పటు చేశామన్నారు.

మంగళవారం 27 -08- 2024

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక



# శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా చండీ హెూమం

**- అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు**
**- చండీ హెూమ విశిష్టతను భక్తులకు హితోపదేశం చేసిన వేద పండితులు**

కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :కరీంనగర్ పట్టణంలోని శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల మహిమాన్విత దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రావణ బహుళ అష్టమి సందర్భంగా సోమవారం రోజున చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య స్వామి దివ్య ఆశీస్సులతో వేద పండితులు చండీ హెూమాన్ని చేపట్టారు. చండీ హెూమ కార్యక్రమానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్త జనాన్ని ఉద్దేశించి వేద పండితులు హితోపదేశం చేశారు. మార్కండేయ పురాణంలోని 13వ అధ్యాయాలలో 700 మంత్రాలతో కూడిన చండి సప్తశతిని పారాయణ చేసి హెూమం నిర్వహించడమే చండీ హెూమమన్నారు. చండీ హెూమం అనేది ఒక ప్రముఖ ప్రత్యేక హెూమం అని, అన్ని కార్యక్రమాలలో విజయం పొందడానికి, జీవితంలోని అన్ని రకాల దోషాలు, అడ్డంకులను తొలగించడానికి చండీ హెూమం శక్తివంతమైందన్నారు. హెూమం వల్ల ప్రతికూల శక్తులన్నీ దూరమవుతాయన్నారు. చండీ రూపంలో ఉన్న మహాదుర్గ ఈ హెూమం యొక్క ప్రధాన దేవత అని చెప్పారు. ముఖ్యంగా అమ్మ ఆశీర్వాదాలు విజయానికి కీర్తికి దోహదపడడమే, దీర్ఘకాల ఆరోగ్యానికే కాకుండా జీవితంలో వచ్చే అడ్డంకులను తొలగిస్తుందన్నారు. అలాగే చండీ పారాయణ వలన సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని, ఎక్కడ చండి ఆరాధనలు జరుగుతాయో అక్కడ దుర్భిక్షం ఉండదన్నారు. లోక కళ్యాణం, సర్వజనులహితం కోసం పరబ్రహ్మస్వరూపిణి అయిన చండికా పరమేశ్వరులు పూజించాలని సూత సంహిత ఉద్ఘాటిస్తోందని, కలియుగంలో చండీ పారాయణ నిర్మించిన శక్తి ఫల సాధనం మరొకటి లేదని, ఇహపర సాధనకు చండీ హెూమం ఉత్తమమైందన్నారు. ప్రతి నెల బహుళ అష్టమి తిథి రోజున దేవాలయంలో చండీ హెూమం గత కొన్ని సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చొరవతో డా. గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో పిజి కోర్సులకు జాతీయ హెూమియో మండలి ఉత్తర్వులు జారీ

గుడివాడ, తెలంగాణ ముచ్చట్లు : గుడివాడలోని డాక్టర్ గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో 2024 - 25 వార్షిక విద్యా సంవత్సరంలో పీజీ కోర్సులకు అనుమతులు ఇస్తూ జాతీయ హెూమియో మండలి ఉత్తర్వులు జారీ చేసింది. వసతులు లేమీ మరియు ప్రొఫెసర్ల కొరతతో ప్రతిష్టాత్మకమైన గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో 24 పీజీ కోర్సు సీట్లను నిలుపుదల చేశారు.

ఎన్నో ఏళ్ల ఘన చరిత్ర ఉన్న గుడివాడ హెూమియో కళాశాలలో అకస్మాత్తుగా పి.జీ సీట్లను రద్దు చేయడంతో తామంత నష్టపోతామంటూ ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రామును హెూమియెూ విద్యార్థులు కలిసి తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నేపథ్యంలో ఏలూరు రోడ్డులోని కళాశాలను సందర్శించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.... ప్రిన్సిపల్ రమాదేవితో కోర్సు రద్దుకు గల కారణాలపై సంప్రదించారు.కళాశాలలో ఎన్ సి హెచ్ బృంద సభ్యులు పర్యటించిన అనంతరం ప్రొఫెసర్ల కొరత, వసతులు లేమీ కారణంగా పీజీ సీట్లను నిలుపుదల చేసినట్లు ఎమ్మెల్యే ప్రిన్సిపల్ ఎమ్మెల్యే రాముకు తెలియజేశారు.వెంటనే స్పందించి ఆయుష్ కమిషనర్ రాజేంద్ర కుమార్ తో ఎమ్మెల్యే రాము మాట్లాడారు. అనంతరం ఢిల్లీలోని జాతీయ హెూమియో మండలి అధికారులతో సమస్య పరిష్కారానికి సంప్రదించారు. ఉన్నత స్థాయిలో ఎమ్మెల్యే రాము చేసిన కృషి ఫలితంగా స్పందించిన ఎన్‌సిహెచ్ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకొని హెూమియో కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి పీజీ కోర్సులను అనుమతి ఇస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.తమ సమస్యపై ఢిల్లీ స్థాయిలో కృషిచేసి పరిష్కరించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు విద్యార్థులు ధన్యవాదాలు తెలియచేశారు. ప్రతిష్టాత్మకమైన గురురాజు ప్రభుత్వ హెూమియో కళాశాలలో పీజీ కోర్సులు కొనసాగేలా చర్యలు తీసుకున్న రామును కళాశాల ప్రొఫెసర్స్ అభినందించారు.

# తెలంగాణ సాధనలో జానపద కళాకారుల పాత్ర కీలకమైంది

**- జానపద కళాకారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది**
**- మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ**
**- రాష్ట్రవ్యాప్తంగా కళా రంగంలో రాణించిన నిష్ణాతులైన 30 మందికి అవార్డుల ప్రధానం**
**- జిల్లా నుండి కళారత్న అవార్డు అందుకున్న రంగసుధాకర్, అలివేలు సమ్మిరెడ్డి**




కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :తెలంగాణ సాధనలో జానపద కళాకారుల పాత్ర కీలకమైందని, కళాకారుల ఆట పాటలతో జనాల్లో చైతన్యం తీసుకువచ్చిందని, రాష్ట్ర ఏర్పాటులో జానపద కళాకారుల ఎంతో ఉందని మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. హుజురాబాద్ కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ 24 వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జానపద కళోత్సవాలు హుజురాబాద్ లో ఘనంగా ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ జానపద కళాకారులను ప్రోత్సహించడానికి రాష్ట్ర ప్రభుత్వం తగినచర్యలుతీసుకుంటుందన్నారు. తెలంగాణ సాంస్కృతిలో జానపదానికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. అనంతరం జానపద కళ రంగంలో రాణించిన 30 మంది నిష్ణాతులకు కళా రవళి సోషియో అసోసియేషన్ ఆధ్వర్యంలో అవార్డులు, ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా అందించి కళాకారులను ఘనంగా సన్మానించారు. అలాగే కరీంనగర్ రంగస్థలం కళాకారుల జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు రంగ సుధాకర్, అలివేలు సమ్మిరెడ్డిలకు కళా రత్న అవార్డులను ప్రధానం చేశారు. జానపద కళ ఉత్సవాల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు , ఆటపాటలు , విభిన్న జానపద గీతాలాపన కార్యక్రమాలు చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్, కళా రవళి సోషియో కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. గోపాల్ రావు, బాధ్యులు దురై రాజ్, బుర్ర నటరాజ్, సౌకత్ అలి, సమ్మయ్య, ఇంద్రకరణ్, రాజు, కుమార్, రాజ్ కుమార్, ప్రతాప శ్రీనివాస్, కిషన్ రావు, నాగభూషణం, నారాయణ, బండి రమేష్, సుధాకర్, ప్రవీణ్, నారాయణ గౌడ్, శ్రీదేవి లతోపాటు రంగస్థలం నటులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ "గీత బోధనలు" ప్రభావ శీలమైనవి

**- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు : వీర్ల వేంకటేశ్వర రావు**
**- రాష్ట్ర ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు**



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, రామడుగు సింగిల్విండో చైర్మన్ వీర్ల వేంకటేశ్వర రావు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మానవ జీవితంలో 'గీత' బోధనలు ప్రభావశీలమైనవని, మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటారని అన్నారు. ఆ శ్రీకృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరికీ అందాలని ఆకాంక్షిస్తూ, ప్రజలకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలంగాణ ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, నూతన జిల్లా అధ్యక్షులు చెదలు సత్తన్నలను ఘనంగా సన్మానించిన డాక్టర్ పేట భాస్కర్, టైగర్ ఆలీ నవాబ్



హైదరా బాద్, కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో తెలంగాణ ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, జిల్లా నూతన అధ్యక్షులు చెదలు సత్యనారాయణ లను తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ ఆలీ నవాబ్ లు ఘనంగా సన్మానించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్ లో జరిగిన మున్నూరుకాపు సంఘం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో నిజామాబాద్ ఎంపీ డి అరవింద్, తెలంగాణ ప్రభుత్వ విప్ లు అది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, కాపు సంఘం గౌరవ అధ్యక్షులు బాదినేని రాజేందర్ లు పాల్గొనగా కార్యక్రమం అంగరంగవైభవంగా సాగింది. ఈసందర్భంగా పేట భాస్కర్, ఆలీ నవాబ్ లు మాట్లాడుతూ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన చెదలు సత్యనారాయణ నాయకత్వంలో సంఘం బలోపేతం కావాలని అందరినీ కలుపుకుని సంఘ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్లుతు అన్ని కుల సంఘాలకు ఆదర్శంగా నిలువాలని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథులుగా పోలీస్ నజర్ న్యూస్ సీఈఓ షేక్ రహీమ్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు తాంద్ర శంకర్ గౌడ్,జగిత్యాల జిల్లా బ్యూరో షేక్ హసీబ్ ఇమ్రాన్, జగిత్యాల జిల్లా ఇంచార్జ్ జావేద్ హైదర్, జగిత్యాల టౌన్ రిపోర్టర్ మసూద్ ఖాన్, డివిజన్ రిపోర్టర్ ఇఎండి నయీమ్, వేములవాడ ఇంచార్జ్ చాంద్ పాషా, జగిత్యాల జిల్లా క్రైమ్ రిపోర్టర్ బుచ్చిరెడ్డి, డివిజన్ క్రైమ్ రిపోర్టర్ శంషుద్దీన్, కోరుట్ల డివిజన్ కెమెరామెన్ అబ్దుల్ సాదిక్, కథలాపూర్ రిపోర్టర్ అర్షద్, కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలిశెట్టి గంగారెడ్డి, బండారి శంకర్, గంగపుత్ర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇట్యాల రాజేందర్, మాదిగ సంఘం అధ్యక్షుడు శనిగారపు రాజేష్, మోర్తాడ్ రాజశేఖర్, రమణ, సాజిద్, గంగారాంలతో పాటు జిల్లాలోని మున్నూరుకాపులు ఇరవై మండలాలకు చెందిన మండల స్థాయి గ్రామ స్థాయి నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు.



# ప్రజలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అందరికీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 'మానవాళికి కర్తవ్యబోధ చేసిన భగవద్గీత.. సన్మార్గానికి కలకాలం అండగా ఉంటుంది. అటువంటి భగవద్గీతను ప్రసాదించిన భగవాన్ శ్రీకృష్ణుడి జన్మదినం అందరికీ అత్యంత పర్వదినం. ప్రపంచానికి గీతను బోధించి, ప్రేమ తత్వాన్ని పంచిన శ్రీకృష్ణుని కృపా కటాక్షాలు మనందరిపై ఉండాలని కోరుకుంటున్నాను. వాడవాడనా ఇంటింటా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకోవాలని మనసారా వేడుకుంటున్నాను.

# నగరంలో వాడవాడ లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : కరీంనగర్ జిల్లా కేంద్రంలో సోమవారం వాడవాడ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా నగరంలోని పలు వీధులలో ఉట్టికొట్టే కార్య క్రమాలతో సంబురాలు జరుపు కోగా పుర వీధులన్నీ ఆధ్యా త్మికతో పండగ వాతావరణం ఏర్పడింది. ఈ వేడుకల్లో చిన్నారుల శ్రీకృష్ణ, గోపిక వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా యువతి, యువకులు, పిల్లలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్ర నియమాకం



కందుకూర్ రూరల్ తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా దారం రాఘవేంద్రను నియమించినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవా సమితి జాతీయ అధ్యక్షులు మల్లెల శివ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం నియామక పత్రాన్ని ఆయన దారం రాఘవేంద్రకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్టణ , ప్రకాశం జిల్లాలోని కాపు కులస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. కాపు కులస్తులను ఆర్థికంగా, రాజకీయంగా బలోపేతం చేసేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపునాడు సేవాసమితి కందుకూరు పట్టణ అధ్యక్షులుగా ఎన్నికైన దారం రాఘవేంద్రకు బండారు నరసింహారావు, శెట్టి కొండయ్య , గోకరాజు హరికృష్ణ, ఏకాంబరం విశ్వనాధ్, గోకరాజు కొండయ్య దారం మహేష్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాల్య మిత్రునికి ఆత్మీయ సన్మానం

## - ఏ.డి.ఈ. కొలుపుల రాజు నార్త్ జోన్ లో మొదటి ర్యాంకు సాధించడం హర్షణీయం

## - 1993-1994 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో 1993-1994 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారి బాల్య మిత్రుడు తెలంగాణ రాష్ట్ర నార్తన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ లో (టిజిఎన్ పిసిసిఎల్) కరీంనగర్ రూరల్ ఏడీఈ గా విధులు నిర్వహిస్తున్న కొలుపుల రాజు కు ఆదివారం రాత్రి ఘనంగా ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్ప గుచ్చాలను అందజేసి, మిఠాయిలు తినిపించి, శాలువాలతో ఘనంగా సన్మానించి,అభినందనలు తెలియజేశారు. అనంతరం మిత్రబృందం మాట్లాడుతూ.. ఇటీవల నార్త్ జోన్ 16 జిల్లాల పరిధిలో అన్ని విభాగాల్లో ఉత్తమ సేవలందించిన నేపథ్యంలో కరీంనగర్ రూరల్ అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ కొలుపుల రాజు సేవలను గుర్తించిన సదరు టి.జి.ఎన్.పి.డి.సి.ఎల్. సీఎండి కర్నాటి వరుణ్ రెడ్డి చేతులమీదుగా కొలుపుల రాజు మెమొంటో, ప్రశంసా పత్రాన్ని అందుకోవడం హర్షణీయమని, మున్ముందు ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులు, ప్రశంసలు అందుకోవాలని, ఇంకా ఉన్నతమైన బాధ్యతలు స్వీకరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు తక్కళ్ళ దేవయ్య, కట్కూరి ఆంజనేయులు, వాసాల శ్రీనివాస్, సిరిపురం మారుతి, పులి పరుషరాములు గౌడ్, వెంకటేష్, చందు, రమేష్ ప్రభాకర్, తోట వెంకటేష్, మల్లేష్, కొలుపుల సత్యం, తదితరులు పాల్గొన్నారు.

# జాన్సన్ గ్లోబల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

## - శ్రీకృష్ణ బోధనాతత్వాన్ని సంగ్రహించాలి

## - జాన్సన్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ : హరికృష్ణ






కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : కరీంనగర్ జిల్లా కేంద్రం లోని జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో సోమవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి,డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్ రెడ్డి లు ప్రారంభించి విద్యార్థులచే వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ, గోపిక వేషధారణలో చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు.అనంతరం చైర్మన్,డైరెక్టర్లు,పలువురు చిన్నారులతో కలిసి ఉట్టి కొట్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణని శ్లోకాలు,గీతాలను అలపిస్తూ చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో జాన్సన్ గ్లోబల్ స్కూల్ డైరెక్టర్ హరిక్రిష్ణ మాట్లాడుతూ శ్రీకృష్ణుని ఆధ్యాత్మిక బోధలనలను, గొప్పతనాన్ని సంగ్రహించాలని,కృష్ణ లీలలను విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలతో పండుగ వాతావరణం నెలకొందని, మన సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంలో జాన్సన్ గ్లోబల్ స్కూల్ ఎప్పుడూ ముందుంటుందని, విద్యార్థులను అందంగా అలంకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,అందరికీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ... ప్రగాఢ సానుభూతి

## - మృతుని చిత్రపటానికి నివాళులు

కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణానికి చెందిన సాయి జనార్ధన సెలక్షన్ అధినేత జోగ జనార్దన్ ఇటీవల స్వర్గస్థులైన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను సోమవారం కోరుట్ల నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మృతుని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



# నిఘానేత్రాల ఆధారంగా మొబైల్ ఫోన్ అందజేత

## - కేశవపట్నం సబ్ ఇన్స్పెక్టర్ : కొత్తపల్లి రవి



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు : కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని కేశవపట్నం మండల కేంద్రంలో సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాకి చెందిన ప్రముఖ కళాకారుడు ఆకునూరి దేవయ్య కు చెందిన రూ. 80 వేలు విలువగల స్మార్ట్ ఫోన్ కేశవపట్నం లో పోయిందని పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయగా, కేశవపట్నం సబ్ ఇన్స్పెక్టర్ కొత్తపల్లి రవి దర్యాప్తు చేపట్టి నిఘానేత్రాల (సీసీ టివి ఫుటేజ్) ఆధారంగా మొబైల్ ని కనుక్కొని సదరు ఫిర్యాదుదారుకి అప్పగించడం జరిగిందని కేశవపట్నం ఎస్సై కె. రవి వెల్లడించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారుడు ఆకునూరు దేవయ్య కేశవపట్నం ఎస్సై కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# హైడ్రా లాగా కరీంనగర్ లో కాడ్రా

## - అక్రమార్కుల గుండెల్లో రైళ్లు


## - వెలిచాల రాజేందర్ కరీంనగర్ పార్లమెంటు ఇంఛార్జి



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రుల సహకారంతో కరీంనగర్లో ప్రభుత్వ ప్రైవేటు భూముల పరిరక్షణకు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ తో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో గత బీఆర్ఎస్ పాలనలో కోట్లాది రూపాయల ప్రభుత్వ, పేదల భూములు యథేచ్ఛగా కబ్జాకు గురయ్యాయని ఆరోపించారు. హైదరాబాద్ లో ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రాలాగా కరీంనగర్లో కాడ్రా అనే ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను కోరుతామని తెలిపారు. కరీంనగర్ చుట్టుపక్కల గ్రామాల్లో బీఆర్ఎస్ హాయంలో గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు కబ్జా అయ్యాయని తెలిపారు. భూ కబ్జాదారులు, అక్రమ కట్టడాల నిర్మాణదారులు,ఇందుకుసహకరించిన ప్రజాప్రతి నిధులు, అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిచ్చేలా చేస్తామని పేర్కొ న్నారు. ఇలాంటి దుర్మార్గపు ఆలోచన చేసే వారి ఆట కట్టిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆదేశాలతో కరీంనగర్ సిపి అభిషేక్ మహంతి పేదల భూములను కబ్జా చేసిన కొంతమంది కార్పొరేటర్లు, నాయకులను అరెస్టు చేసి జైలుకు పంపించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సిపి అభిషేక్ మహంతి నిజాయితీగా పని చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. పేదలకు న్యాయం జరిగే విధంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఎల్ఎండి రిజర్వాయర్ ఫుల్ ట్యాంక్ లెవెల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు పెద్ద ఎత్తున జరిగాయని, రిజర్వాయర్లు అక్రమణాలు పెరిగాయని, గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఏమాత్రం పట్టించుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించాల్సిన గత పాలకులు, నాయకులే దగ్గరుండి ప్రభుత్వ భూముల కబ్జాలో ప్రధాన పోషించడం దారుణమని మండిపడ్డారు. పేదల భూములను సైతం కబ్జా చేసి జలగల్లాగా పట్టిపీడించారని ఆరోపించారు. ప్రభుత్వం ఈ విషయంలో చాలా సీరియస్ గా ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. హైడ్రాలాగా కరీంనగర్లో ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులను కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు. తద్వారా ప్రభుత్వ భూముల పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు. హైడ్రాలాగా కరీంనగర్లో కాడ్రా వ్యవస్థను వివిధ శాఖల అధికారులతో పాటు పోలీసు అధికారులతో కలిసి ఒక అథారిటీని ఏర్పాటు చేసేలా చూస్తామని చెప్పారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయాలంటే అక్రమార్కుల వెన్నులో వణుకు పుట్టేలా చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్లో పేదల భూములను లాక్కున్న వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు. చెరువులు, కుంటలు, కాలువల కబ్జాపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. అక్రమ నిర్మాణాలు భూముల కబ్జాపై ఉక్కు పాదం మోపుతూ ఇకముందు కబ్జాలు కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని తెలిపారు. పేదలు ఎలాంటి ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం అండగా ఉంటుందని వెలిచాలరాజేందర్ రావు పేర్కొన్నారు.

# వైరల్ ఫీవర్లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - సుప్రీం మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు : డాక్టర్ ద్యావ రాం రెడ్డి



కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :వర్షాకాలం శీతాకాలం వైరస్ ఫీవర్లకు పెట్టింది పేరు ఈ కాలాల్లో వైరస్ ల సంక్రమణ అధికంగా ఉంటుంది. వర్షాకాలం,శీతాకాలంలో తరచుగా వాతావరణ మార్పులు చోటు చేసుకుంటాయి.తుఫాన్ల ప్రభావంతో కొన్నిసార్లు మబ్బు పెట్టి ఈదురు గాలులు వీస్తుండడం వల్ల వృద్ధులపై, చిన్నారులపై ప్రభావం పడుతుంది. ముఖ్యంగా జలుబు,దగ్గు,వైరల్ ఫీవర్లు వెంటాడుతుంటాయి. పాఠశాలకు వెళ్లే పిల్లలు ఉంటే ఒకరి నుండి ఇంకొకరికి వైరల్ ఫీవర్లు సంక్రమించే ప్రమాదం ఉంటుందని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా కేంద్రంలో సుప్రీం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో డ్యూటీ డాక్టర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ద్యావ రాం రెడ్డి సూచించారు.

**వైరల్ ఫీవర్ లక్షణాలు**

హై గ్రేడ్ జ్వరం (103-104ఎఫ్) వరకు వెళ్లవచ్చు), తలనొప్పి (తేలికపాటి నుంచి తీవ్రమైన), గొంతు నొప్పిముక్కు కారడం, కండరాల నొప్పి, కీళ్ల నొప్పి, నిర్జలీకరణం (డీహైడ్రేషన్ ), డయేరియా, పొత్తికడుపు నొప్పి, వికారం/వాంతులు, అలసట, కళ్లు తిరగడం, చలి, కళ్లు ఎర్రబారడం, ముఖ వాపు, చర్మంపై దద్దుర్లు, ఆకలి లేకపోవడం లక్షణాలు ఉంటాయని, ఇలాంటి లక్షణాలు కనిపించినపుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని, ఇల్లు, ఇంటి ఆవరణ ప్రాంతాలను దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ ద్యావ రాం రెడ్డి ప్రజలను కోరారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# ఆకట్టుకున్న శ్రీకృష్ణుని బొమ్మల కొలువు



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : బోండా రాంబాబు, లక్ష్మి రమణ దంపతుల నివాసంలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు అందరినీ ఆకట్టుకుంది. ఎస్ఆర్ కేఆర్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ పీ సుబ్బారావు మాట్లాడుతూ బొమ్మల కొలువులు ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, శాంతిని కోరుకుంటాయని, సుమారు 108 రకాల వంటకాలు, శ్రీకృష్ణుని విగ్రహాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలోరాయప్రోలు భగవాన్, కారుమూరి సత్యనారాయణ,పరుచూరి నాగేశ్వరరావు, కొండేటి శివకుమార్, ఓలేటి శ్రీనివాస్, భట్టిప్రోలు శ్రీనివాసరావు, పేరిచర్ల లక్ష్మణ వర్మ, చిక్కాల బాబ్జీ, కొత్త శ్రీనివాస్, జూలూరి రాజా, గుండు సుమూర్తి,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీఏ సమన్వయ కమిటీల ఏర్పాటు కృషి

## - మంతెన రామరాజు



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : భీమవరం నియోజకవర్గం వీరవాసరం, భీమవరం మండల కమిటీల సమావేశం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అధ్యక్షతన నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప.గో. జిల్లా టిడిపి అధ్యక్షుడు మంతెన రామరాజు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల, పట్టణ నియోజకవర్గస్థాయి వరకు ఎన్డీఏ కూటమి సమన్వయ కమిటీల ఏర్పాటుకు బిజెపి, జనసేన, టిడిపి అధిష్టాన నాయకులతో చర్చిస్తున్నామని త్వరలోనే ఎన్డీఏ కూటమి నియోజకవర్గ సమన్వయ కమిటీలు నియామకాలు జరగనున్నాయని తెలిపారు. నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కొరకు ఏపీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రణాళిక బద్దంగా ముందుకు వెళుతున్నారని గ్రామ సభలు విజయవంతం కావడంతో పనికి ఉపాధి పథకాల అభివృద్ధికీ నిధులు మంజూరు కానున్నాయని తెలిపారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి నాయకత్వంతో ఎటువంటి విభేదాలు లేకుండా నాయకులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర కార్యదర్శులు కోళ్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ వైయస్ జగన్ రాక్షస పరిపాలన వల్ల రాష్ట్రం 20 ఏళ్లకు వెనుకబడిందని రాష్ట్ర అభివృద్ధిలో నాయకులు, కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజుని ఇరు మండలాల పార్టీల నాయకులు సాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో వీరవాసరం మండల టిడిపి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్, వీరవల్లి శ్రీనివాస్, భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు రేవు వెంకన్న, కౌరు పృథ్వీశంకర్, వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, మాజీ ఎంపీపీ బర్రె నెహ్రూ, జిల్లా అధికార ప్రతినిధి వీరవల్లి చంద్రశేఖర్, పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు, గూడూరి సుబ్బారావు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపల్లి వెంకట్, కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ల నాగబాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆడిదేల చిరంజీవి, మండల ఐటీడీపీ అధ్యక్షులు కడలి వాసు, బొడ్డు మోహన్, టిడిపి నాయకులు మల్ల శ్రీరామమూర్తి, పాల రామచంద్రుడు, చింత కనకయ్య, బస్వాని పోతురాజు, కొల్లాటి గోవింద్, కౌరు భాస్కరరావు, మైగాపుల గంగారాం, ఆదిరెడ్డి గంగాధర్, మైగాపుల నాగభూషణం, అల్లూరి సుబ్రహ్మణ్యరాజు, వేగేసిన శ్రీనివాసరాజు, రెండు మండలాల గ్రామ పార్టీల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగఉపాధ్యాయులకు పాత పెన్షనే మేలు : ఏపీటీఎఫ్-1938

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : ఉద్యోగఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని ఏపీటీఎఫ్-1938 పశ్చిమగోదావరి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి రమణ, జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ బాబాజీ సాహెబ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ప్రవేశానికి ప్రకటన చేసిందన్నారు. ఈ పథకం ద్వారా 25 ఏళ్లు సర్వీసు పూర్తిచేసిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 50 శాతం పెన్షన్తో పాటు గ్రాట్యుటీ, డీఆర్ కూడా ఇస్తామని చెప్పారన్నారు. అయితే గత రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీపీఎస్ పథకంలో 50శాతం పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ గ్రాట్యుటీ, డీఆర్లపై స్పష్టమైన హామీ ఇవ్వలేదన్నారు. అయితే ఉద్యోగులు మాత్రం పాత పెన్షన్ పథకంలో ఉన్న ప్రయోజనాలు మాత్రమే కోరుకుంటున్నారని వివరించారు. 10 శాతం ఉద్యోగుల నుంచి కట్టించుకునే సొమ్ము షేర్ మార్కెట్లో పెట్టడం వల్ల ఉద్యోగులకు ఉపయోగం కాదని తెలిపారు. ఉద్యోగి ఎలాంటి కంట్రిబ్యూషన్ చెల్లించకుండా ఇచ్చే పాత పెన్షన్ను పునరుద్ధరించాలని, సర్వీసు వ్యవధితో సంబంధం లేకుండా అందరికీ పాత పెన్షన్ వర్తింపజేయడమే న్యాయ సమ్మతమని,నూతన కూటమి ప్రభుత్వం పాత పెన్షన్ పథకం అమలుకు ఆలోచన చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమీడియా సమావేశంలో ఏపీటీఎఫ్-1938 ప. గో.జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు వేమూరి శ్రీవల్లి, ఏ ఎన్ వి సుభాషిణి, పెద్దాడ రాజేశ్వరరావు, బి.దుర్గాప్రసాద్ ,పి నాగరాజు, సిహెచ్ఎన్ఆర్ఎల్ కుమారి, కె.జాన్ మోజెస్, మమత, సూర్యకళ, అన్నపూర్ణ, ఆదినారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్రీడా సంబరాలు

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం పేరిట ఆగస్టు 26 సోమవారం నుండి క్రీడా సంబరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎం.రాజేష్ తెలిపారు. దీనిలో భాగంగా భీమవరం డి.ఎన్.ఆర్. కాలేజ్ %ట% ఎస్.సి.హెచ్.బి.ఆర్.ఎం. హైస్కూల్ నందు 27వ తేదీ 18 నుండి 60 ఏళ్ళ వయసు మధ్య కలిగిన క్రీడాకారులకు వివిధ క్రీడా పోటీల నిర్వహణ, 28న పిల్లలకు క్రీడా పోటీల నిర్వహణ, 29న 3కె ర్యాలీ నిర్వహణ, అత్యుత్తమ క్రీడాకారుల సన్మానం.

# అట్టహాసంగా కొవ్వలి జన్మదిన వేడుకలు





నరసాపురం,తెలంగాణ ముచ్చట్లు : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఆ పార్టీ సీనియర్ నాయకులు, కొవ్వలి ఫౌండేషన్ రథసారథి కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలు సోమవారం ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. నర్సాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుండి కొవ్వలి రామ్మోహన్ నాయుడు అభిమానులు ఆయన నివాసానికి చేరుకుని పుష్పగుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలుపి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు రామ్మోహన్ నాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొవ్వలి అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు.

**బండారు ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ......**

కొవ్వలి రావెమ్మోహన్ నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన స్నేహితుడు బండారు విశ్వ మోహన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రుస్తుంబాద లోని స్థానిక లెప్రసీ కాలనీలో ఉన్న రోగులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు పలువురు అభినందించారు. కార్యక్రమాలు నిర్వహించారు.

# పేద విద్యార్థులకు దాతలు సహకరించాలి

## వాచ్ మెన్ ఇద్దరు కుమారుల విద్యకు రూ 25 వేలు సహకారం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : ప్రతిభ ఉండి ఆర్థిక లేమితో విద్యకు దూరంగా ఉన్నా పేద విద్యార్థులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన ఇద్దరు విద్యార్థుల చదువు నిమిత్తం రూ 25 వేలు విజయ సంజన అపార్ట్ మెంట్ వాసులు సహకారంతో ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా అందించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ భీమవరం నియోజకవర్గ పరిధిలో విద్య, వైద్య కోసం ఒక ట్రస్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నామని, దీనికి ఎంతో మంది స్పందిస్తున్నారని అన్నారు. విజయ సంజన అపార్ట్ మెంట్ వాసులు, శ్రీవిజ్ఞానవేదిక, స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి విద్యార్థుల చదువు కోసం ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ విజయ సంజన అపార్ట్ మెంట్ కు చెందిన వాచ్ మెన్ కుమారులు ఎస్ కెన్నిత్ (7వ తరగతి), ఎస్ కొమల్ (3వ తరగతి) చదువు నిమిత్తం రూ 25 వేలు ఎమ్మెల్యే అంజిబాబు ద్వారా విజయ సంజన అపార్ట్ మెంట్ కమిటీ సభ్యులు చల్లా రావు, టివివి ప్రసాద్, బంగారురాజు, జవ్వాది శ్రీనివాస్, బాపిరాజు, లక్కోల సహకారంతో అందించామని అన్నారు. కార్యక్రమంలో కోళ్ల నాగేశ్వరరావు, చల్లా రాము, కొప్పినిడి బాబీ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డనపూడి గ్రామం లో సురక్షిత మంచినీటి ట్యాంకుల నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధులుగా హాజరైన ఎమ్మెల్యే కనుమూరి, జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన





కాళ్ల, తెలంగాణ ముచ్చట్లు : సోమవారం ఉండి నియోజవర్గం కాళ్ల మండలం దొడ్డనపూడి గ్రామం లో సర్పంచ్ కొల్లు సుబ్బారావు ఆధ్వర్యంలో సురక్షిత మంచినీటి ట్యాంకులు నూతన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు, ఉండి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు, జనసేన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎరుబండి రామాంజనేయులు, నాగేశ్వరావు, జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జన సైనికులు పాల్గొన్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్ల సొమ్ము చెల్లించి న్యాయం చేయాలని.. ఎమ్మెల్యే పులపర్తి కి వినతిపత్రం



భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : అగ్రిగోల్డ్ బాధితుల డిపాజిట్ల సొమ్ము చెల్లించి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులుకు అసోసియేషన్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. సోమవారం భీమవరం ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం సమర్పించి ఈసందర్భంగా భీమారావు మాట్లాడుతూ పదిన్నర లక్షల మంది బాధితులకు 3080 కోట్ల రూపాయలు చెల్లించ వలసి వుందన్నారు. అగ్రిగోల్డ్ సమస్య పరిష్కారానికి స్పెషల్ పర్పస్ వెహికల్ (ఎస్ పి వి) ఏర్పాటు చేయాలని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటినీ సంరక్షించుటకు చర్యలు తీసుకోవాలని, బినామీల పేరుతో అగ్రిగోల్డ్ యజమానులు దాచుకున్న భూములు, ఆస్థులు స్వాధీనం చేసుకోవాలని కోరారు. మరణించిన బాధిత కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో చెల్లిచి న్యాయం చేయాలని కోరారు. అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భీమవరం బ్రాంచి గౌరవాధ్యక్షులు ఎం.సీతారాం ప్రసాద్, అధ్యక్షుడు కె.గోపాలకృష్ణ పాల్గొన్నారు.


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL12273
తెలుగు దిన పత్రిక



# సినిమా న్యూస్



# ఒకే దెబ్బకు రెండు పిట్టలు పట్టిన పీసీ!




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియాలో హల్చల్ చేస్తోన్న సంగతి తెలిసిందే. అమ్మడు న్యూయార్క్ నుంచి ఇండియాకి రాగానే పనుల్లో నిమగ్నమైంది. ఓవైపు సోదరుడు సిద్దార్థ్ చోప్రా పెళ్లి...మరోవైపు పానీ రిలీజ్ పనుల్లో బిజీగా గడుపుతున్నట్లు కనిపిస్తుంది. రెండు ఒకేసారి వచ్చేలా తన సమయం ఏమాత్రం వృధా కాకుండా ఇండియా ట్రిప్ ప్లాన్ చేసుకున్నట్లు కనిపిస్తుంది. సిద్దార్థ్ చోప్రా పెళ్లి అనంతరం అమ్మడు పానీ రిలీజ్ పనుల్లో బిజీ అవుతుంది. పానీ చిత్రాన్ని అక్టోబర్ 18న రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా అమ్మడు ముంబై పిల్మ్ సిటీని సందర్శించింది. ఇలా ఫిల్మ్ సిటీని సందర్శించడం చాలా కాలం తర్వాత జరుగుతోంది. ఈ సందర్భంగా ఓ వీడియోని పోస్ట్ చేసింది. %-%గదర్%-%లోని ఐకానిక్ 'ఘర్ అయా పరదేశి' పాటను జోడించి ఫాలోవర్లను ఉత్సాహపరిచింది. ఈ పాటతో అమ్మడు మంచి మార్కులు కొట్టేసింది. ప్రియాంక స్వదేశానికి తిరిగి వచ్చినట్లు అనే ఫీల్ ని తీసుకొచ్చింది. తన ఇండియా జర్నీ గురించి ఎమోషనల్ ఎమోజీలను పోస్ట్ చేసింది. హాలీవుడ్ కి వెళ్లిన తర్వాత ప్రియాంక ఇండియా నుంచి ఎలాంటి వ్యతిరేకత ఎదుర్కుందో తెలిసిందే. హాలీవుడ్ సినిమాల కోసం భారతదేశ సంస్కృతి సంప్రదాయాల్ని మట్టిగలుపుతుందని తీవ్ర విమర్శలు ఎదుర్కుంది. నెట్టింట పెద్ద ఎత్తున ట్రోలింగ్ ఎదుర్కుంది. కానీ తాజాగా వీడియోతో అన్ని లెక్కలు సరి చేసింది. అయితే సోదరుడి వివాహం అనంతరం పీసీ %-%పానీ%-% రిలీజ్ వరకూ ఇండియాలో ఉంటుందా? ఉండదా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి ఈ సందర్భంగా గతంలో కమిట్ అయిన బాలీవుడ్ చిత్రాల గురించి ఏదైనా అప్ డేట్ ఇస్తుందా? అన్నది చూడాలి.

# 'సాహెూ' బ్యూటీ అరుదైన వంద రికార్డ్



ప్రభాస్ హీరోగా నటించిన సాహెూ సినిమాలో హీరోయిన్ గా నటించిన ముద్దుగుమ్మ శ్రద్దా కపూర్. సాహెూ సినిమా తెలుగు లో పెద్దగా ఆడకున్నా కూడా హిందీలో భారీ వసూళ్లను దక్కించుకుంది. దాంతో సాహెూ సినిమా దాదాపుగా రూ.150 కోట్ల వసూళ్లు నమోదు చేసింది. ఈ మధ్య కాలంలో హీరోలు వరుసగా వందల కోట్ల వసూళ్లు రాబడుతున్నారు. కానీ హీరోయిన్స్ లో ఒక్కరు ఇద్దరు మాత్రమే వందల కోట్ల క్లబ్ లో ఉన్నారు. కానీ శ్రద్దా కపూర్ మాత్రం ఏకంగా తాను నటించిన ఏడు సినిమాలతో వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించి రికార్డ్ సృష్టించింది. తాజాగా విడుదల అయిన స్త్రీ 2 సినిమా ఇండియాతో పాటు, విదేశాల్లో కూడా భారీ వసూళ్లను రాబడుతూ దూసుకు పోతుంది. ఇప్పటి వరకు దాదాపుగా రూ.400 కోట్ల వసూళ్లను ఈ సినిమా రాబట్టిందని బాలీవుడ్ మీడియా వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. రాజ్ కుమార్ రావు హీరోగా నటించిన స్త్రీ 2 సినిమాకు బాక్సాఫీస్ వద్ద నమోదు అవుతున్న వసూళ్లు చూసి ఇండస్ట్రీ వర్గాల వారు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ ఉన్నారు. బాలీవుడ్ లో ఈ ఏడాది సాలిడ్ హిట్ లేదు అనుకుంటున్న సమయంలో అనూహ్యంగా ఈ విజయం నమోదు అయ్యింది. సాహెూ, స్త్రీ 2 సినిమాలతో పాటు ఇంకా చిచ్చోరే సినిమా కూడా శ్రద్దా కపూర్ కి వంద కోట్లకు పైగా వసూళ్లు ఇచ్చింది. సుశాంత్ సింగ్ రాజ్ పూత్ హీరోగా నటించిన ఆ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుని దాదాపుగా రూ.150 కోట్ల వసూళ్లు సాధించింది. ఈ అమ్మడు నటించిన మరో చిత్రం తూ జూటీ మై మక్కర్ చిత్రం కూడా ప్రపంచ వ్యాప్తంగా దాదాపుగా రూ.145 కోట్ల వసూళ్లు నమోదు చేసినట్లుగా తెలుస్తోంది. ఈమె చేసిన లేడీ ఓరియంటెడ్ సినిమాలకు కూడా ఈ స్థాయిలోనే వసూళ్లు నమోదు అవ్వడం జరిగింది.

# స్నేహితుడు కోసం త్రిష ఆ ఛాన్స్ తీసుకుందా?



స్టార్ హీరోయిన్లు అంతా ఇప్పుడు ఐటం నంబర్ల ఆఫర్లు వస్తే ఏమాత్రం మిస్ చేసుకోకుండా సద్వినియోగం చేసుకుంటున్నారు. సమంత, తమన్నా, కాజల్ అగర్వాల్, పూజాహెగ్డే, శ్రుతిహాసన్ ఇలా ఏ ఒక్కరు ఐటం పాట అంటే తగ్గేదేలే! అంటూ చెలరేగుతున్నారు. హీరోయిన్ గా కొనసాగుతూనే ఆ రకమైన అవకాశాలు సైతం సద్వినియోగం చేసుకుంటున్నారు. ఇక అవకాశాలు లేని భామలకైతే ఇలాంటి అవకాశం వస్తే? అదే మహా ప్రసాదంగా భావిస్తున్నారు. కానీ అందాల త్రిష మాత్రం ఇంతవరకూ ఆ ఛాన్స్ తీసుకోలేదు. అమ్మడు ఎంతో మంది సీనియర్ హీరోలతో పనిచేసింది. సెకెండ్ ఇన్సింగ్స్ ని సైతం అదే దూకుడుతో ముందుకు తీసుకెళ్తోంది. %-%పొన్నియన్ సెల్వన్%-% తర్వాత అమ్మడి కెరీర్ మరింత స్పీడప్ అయింది. ఇప్పుడున్న దశలో త్రిష కి ఐటం పాటలు చేసే అవసరం లేదు. మరి అలాంటి త్రిష ఇప్పుడు స్నేహితుడు తలపతి విజయ్ కోసం ఛాన్స్ తీసుకుంటుందా? అంటే అవుననే గుస గుస వినిపిస్తుంది. ప్రస్తుతం విజయ్ హీరోగా వెంకట్ ప్రభు తెరకెక్కించిన %-%గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్%-% రిలీజ్ కి రెడీ అవుతోన్న సంగతి తెలిసిదే. మరో పది రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఐశ్వర్య తో సీనియర్ హీరో రొమాంటిక్ సాంగ్!



విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. %-%ఎఫ్-2%-, -%ఎఫ్-3%-% తర్వాత ఇద్దరి కాంబినేషన్ లో రూపొందుతున్న చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో వెంకటేష్ కి భార్య పాత్రలో ఐశ్వర్యా రాజేష్ , ప్రియురాలి పాత్రలో మీనాక్షి చౌదరి నటిస్తున్నారు. దీంతో ఇద్దరి భామల మధ్య ముద్దుల ప్రియుడిగా మరోసారి వెంకీ హైలైట్ కాబోతున్నారు. ఫ్యామిలీ స్టోరీలకు హాస్యాన్ని జోడించి తీయడంలో అనీల్ టేకింగ్ తిరుగుండదు. ఆ రకంగా ఇప్పటి వరకూ అతడికి వైఫల్యమే లేదు. ఒకే జానర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద కోట్లు కొల్లగొడుతున్నాడు. ఈసారి వెంకీ ఫ్యామిలీ ఇమేజ్ ని తెలివిగా ఎన్ క్యాష్ చేస్తున్నాడు. తాజాగా ఈ సినిమా అప్ డేట్ అందింది. ప్రస్తుతం పోల్లాచ్చిలో షూటింగ్ జరుగుతుంది. అక్కడ అందమైన లొకేషన్లలో వెంకటేష్-ఐశ్వర్యలపై భార్యభర్తల మధ్య ప్రేమను తెలిపే ఓ పాటని చిత్రీకరిస్తున్నారు. ఈ పాటని భాస్కర భట్ల రచించగా, భీమ్స్ సంగీతం అందిస్తున్నాడు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తు న్నాడు. సినిమాలో ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. పాటతో పాటు అక్కడ కొంత టాకీ పార్టు కూడా పూర్తి చేయనున్నట్లుతెలుస్తోంది. అటుపై యూనిట్ హైదరాబాద్ కి తిరుగొస్తుంది. అనం తరం కొన్ని రోజులు విరామం ఇచ్చి మళ్లీ కొత్త షెడ్యూల్ ప్రారంభిస్తారు. నవంబర్ కల్లా షూటింగ్ పూర్తి చేయాలన్నది అనీల్ ప్లాన్. చిత్రీకరణ విషయంలో అనీల్ ప్లానింగ్ ప్రకారం పూర్తి చేస్తాడు. ఎలాంటి డిలే లు ఉండవు. అలాగే బడ్జెట్ కూడా అనుకున్న దాంట్లోనూ ముగిస్తాడు. నిర్మాతలపై అదనపు భారం మోపకుండా చూస్తాడు. ఆ రకంగా నిర్మాత దిల్ రాజు- అనీల్ మధ్య మంచి అండర్ స్టాండింగ్ ఉంది. రాజుగారు ఇష్టపడే దర్శకుల్లో అనీల్ కూడా ఒకరు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in "Mail I'd: telanganamuchatlu.in@gmail.com